# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
10-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 358

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## రైతుబంధు పథకం బంద్...


**రాహుల బంద్ స్టార్**

**సిఎం రేవంత్‌పై కెటిఆర్ వ్యంగ్యాస్త్రాలు**



**రాజన్నసిరిసిల్ల,(క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో రైతు బంధు పథకాన్ని బంద్ చేసి.. కొత్తగా రాహుల్ బంధు పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ తీసుకు వచ్చారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యంగ్యంగా అన్నారు.

2లో



# ఆ ఇద్దరిపై వేటు తప్పదా?

**దానం నాగేందర్, కడియం శ్రీహరి మెడలపై కత్తి?**

**ఎమ్మెల్యేలుగా అనర్హతకు గురయ్యే అవకాశాలు**

**తీర్పు రిజర్వు చేసిన స్పీకర్ ప్రసాద్ కుమార్**






2లో

## కవితకు మళ్లీ నోటీసులు!

లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం..

కవిత సహా 23 మందికి నోటీసులు







# యుద్ధంలోకి చైనా, రష్యా?

ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధంలోకి చైనా, రష్యా కూడా రానున్నాయా? ఇరాన్ కు మద్దతుగా బరిలోకి దిగనున్నాయా? అంటే ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే ఆ అవకాశం లేకపోలేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ రెండు దేశాలను యుద్ధంలోకి దించాలని అమెరికా అధ్యక్షుడు ఇప్పటికే పలు ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు గల్ఫ్ దేశాల నుంచి క్రూడాయిల్ ఎగుమతి కాకుండా ఇరాన్ అడ్డుకుంటోంది. ఈ సంక్షోభానికి అడ్డుకట్ట వేయాలంటే తాము రంగంలోకి దిగాల్సిందేనన్న ఆలోచనలో రెండు దేశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

### లాగాలని అమెరికా అధ్యక్షుడి ప్రయత్నం

### పదే పదే ఆ రెండు దేశాల పేరెత్తుతున్న ట్రంప్

- చమురు ఎగుమతులను అడ్డుకుంటున్నఇరాన్
- గల్ఫ్ చమురు నౌకలను పేల్చేస్తామని హెచ్చరిక
- చైనా, రష్యాలకు ఆయిల్ కొరత ఏర్పడే ప్రమాదం
- ఇది జరిగితే రెండు దేశాలు యుద్ధంలోకి వచ్చే చాన్స్

**(క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో )**

ఇరాన్ మీద అమెరికా, ఇజ్రాయెల్ విచక్షణా రహితంగా దాడులు చేస్తున్నాయి. కేవలం సైనిక స్థావరాల మీదనే కాకుండా.. బహిరంగ ప్రదేశాలు, ప్రభుత్వ ఆస్తులను సర్వనాశనం చేస్తున్నాయి. విద్యుత్, రోడ్లు, నీరు, ఇంటర్నెట్ తో పాటు ఇరాన్ ఆర్థిక మూలాలను తీవ్రంగా దెబ్బ తీస్తున్నాయి. ఇరాన్ బేషరుతుగా లొంగిపోయేదాకా ఈ దాడులు కొనసాగుతాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

- మిగతా 2వ పేజీలో

# మూసీ అభివృద్ధిని అడ్డుకోవడం తగదు

**చెరువుల పునరుద్ధరణ కొనసాగుతుంది**

**నిర్వాసితులకు డబుల్ ఇళ్లు ఇస్తాం**

**కూకట్‌పల్లి నల్ల చెరువును ప్రారంభం**

**చెరువుకు హారతి ఇచ్చిన సిఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** మూసీ అభివృద్ధిని అడ్డుకోవడమంటే..తెలంగాణ పురోగతిని అడ్డుకోవడమే అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నిర్వాసితుల్లో అర్హులైన పేదలు ఉంటే వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తాం. పేదవాడి ఇల్లు కూల్చడం ప్రభుత్వ ఉద్దేశం కాదన్నారు. వరదల వల్ల ఇళ్లు మునిగిపోతే కుటుంబం మొత్తం నష్టపోతుంది. వరద ముప్పును తప్పించాలంటే చెరువులను పునరుద్ధరించాలి.

- మిగతా 2వ పేజీలో

# శ్రీవారికి అపచారం చేస్తే ఊరుకునేది లేదు

**లడ్డూ కల్తీపై ఇంకా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు**

**గతంలో జరిగిన పొరపాట్లు లేకుండా పట్టాదార్ పాస్ పుస్తకాలు**

**నంద్యాల జిల్లా పర్యటనలో సిఎం చంద్రబాబు**



**నంద్యాల,(క్రైమ్ మిర్రర్):** శ్రీవారికి అపచారం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని, మతవిద్వేషాలను రెచ్చగొట్టాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు హెచ్చరించారు. లడ్డూ కల్తీపై ఇంకా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

2లో




## ఇరాన్ కొత్త సుప్రీంగా మొజ్తబా

**ఖమేనీ రెండో కుమారుడు మొజ్తబా**

**దేశవ్యాప్తంగా ప్రజలు సంబరాలు**

**లెబనాన్, ,(క్రైమ్ మిర్రర్):** ఇజ్రాయెల్, అమెరికాతో యుద్ధం భీకరంగా సాగుతున్న వేళ ఇరాన్ తన కొత్త సుప్రీం లీడర్‌ను ఎన్నుకుంది. అమెరికా హెచ్చరికలను భేఖాతరు చేస్తూ ఖమేనీ రెండో కుమారుడు మొజ్తబా ఖమేనీని కొత్త నేతగా ప్రకటించింది.

2లో



## సిలిండర్ బుకింగ్‌లో కీలక మార్పులు

**రెండో సిలిండర్ బుకింగ్ గడువు 25 రోజులకు పెంపు**

న్యూఢిల్లీ,మార్చి 9(ఆర్ఎన్ఎ): దేశీయ గ్యాస్ సిలిండర్ల బుకింగ్‌కు సంబంధించి నిబంధనల్లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి.

# అమెరికా, ఇజ్రాయెల్‌తో మోదీ రాజీపడ్డారు

కుట్ర బయటపడుతుందనే వెనుకడుగు

దేశ ప్రజలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది

సంక్షోభంతో చమురు ధరల పెరిగే అవకాశం

కేంద్రంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

పశ్చిమాసియా సంక్షోభంపై చర్చకు డిమాండ్

# ఎనిమిదేళ్ల యుద్ధానికైనా సిద్ధం

**చమురు సంపద కోసమే ఈ యుద్ధం.. చమురునూ కబ్జాకు అమెరికా పన్నాగం**

**ఇరాన్‌ను ముక్కలు చేసేందుకు కుట్ర.. దేశాన్ని కాపాడుకునేందుకే మా పోరాటం**

**అమెరికా, ఇజ్రాయెల్‌కు లొంగే ప్రసక్తే లేదు.. ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి వెల్లడి**

**హోర్ముజ్ జలసంధి మూసివేతపై సంకేతాలు!**

**లెబనాన్, (క్రైమ్ మిర్రర్):** అమెరికాపై ఇరాన్ సంచలన ఆరోపణలు చేసింది. తమ దేశాన్ని ముక్కలు చేయాలని అమెరికా కుట్ర పన్నిందని

2లో



# యుద్ధంలోకి చైనా, రష్యా?

(మొదటి పేజీ తరువాయి)

అయితే అమెరికాకు లొంగిపోయే ప్రసక్తే లేదని, ధీటుగా పోరాడతామని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ప్రకటించారు. ట్రంప్, నెతన్యాహు సమాధుల దాకా తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఆయన ప్రకటన తర్వాత డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ.. ఇరాన్ తో ఒప్పందాలు, చర్చలు ఏమీ లేవని.. ఇరాన్ ను సర్వనాశనం చేస్తామని ప్రకటించారు. దీంతో యుద్ధం మరింత భయంకరంగా మారుతోంది. రెండు రోజులుగా యుద్ధం అత్యంత భయంకరంగా సాగుతోంది. అటు ఇరాన్ కూడా తన చుట్టూ ఉన్న గల్ఫ్ దేశాలపై ఇకపై దాడులు చేయబోమని ప్రకటించింది. కానీ ఆ దేశాల నుంచి అమెరికా ఇరాన్ మీద దాడులు చేస్తే మాత్రం.. ప్రతిదాడులు తప్పవని హెచ్చరించింది. ఇప్పటికే ఈ యుద్ధంలోకి చాలా దేశాల ప్రత్యక్షంగా దిగేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. మరైవైపు ఇరాన్ చమురు ఎగుమతులు పూర్తిగా ఆగిపోయాయి. గల్ఫ్ దేశాల నుంచి ఎలాంటి చమురు ఎగుమతులు ఉండట్లేదు. ఇదే అదనుగా అమెరికా, ఇజ్రాయెల్ తీవ్రంగా దాడులు చేస్తున్నాయి. ఇజ్రాయెల్ మీద ఇరాన్ దాడులు కూడా భీకరంగా సాగుతున్నాయి. ఇలా ఇరు దేశాలు ఒకరిపై ఒకరు అత్యంత భయంకరంగా దాడులు చేసుకుంటున్నాయి. ఇరాన్ తగ్గకపోవడంతో యుద్ధం తీవ్రత మరింత పెరుగుతోంది. అమెరికా, ఇజ్రాయెల్ సైనిక శక్తిని మూకుమ్మడిగా ఎదుర్కునే సామర్థ్యం ఇరాన్ కు లేకపోయినా.. వెనక్కు తగ్గట్లేదు. భీకరంగా ప్రతి దాడులు చేస్తూనే ఉంది. ఈ యుద్ధంలోకి రష్యా, చైనాలను లాగాలని అగ్రరాజ్యం చూస్తోంది. ఆ దేశాలు వచ్చినా రాకపోయినా.. ఇరాన్ ను మరింతగా



నష్టపరిచేందుకు అమెరికా, ఇజ్రాయెల్ సిద్ధం అయినట్టు కనిపిస్తోంది.

**వారం రోజులు దాటినా..**

పశ్చిమాసియా యుద్ధం వారం రోజులకు చేరుకుంది. మొదలైన రెండు మూడు రోజులకే పూర్తవుతుందని అంతా అనుకున్నారు కానీ.. యుద్ధం ఇంకా కొనసాగడం అంటే దాని పరిస్థితి ఎంత భయంకరంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే తాజాగా ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ సంచలన ఆరోపణలు చేసింది. ఇరాన్ వెనక రష్యా ఉందని.. ఆయుధపరంగా సాయం చేస్తోంది కాబట్టే.. తమ యుద్ధ విమానాల మీద క్షిపణులతో ఇరాన్ దాడి చేయగలుగుతుంది అంటూ వ్యాఖ్యలు చేసింది. అయితే ఈ వ్యాఖ్యలను రష్యా ఖండించింది. రాజకీయపరంగా ఇరాన్ మీరా దాడిని ఖండించాం తప్ప.. ఆయుధ పరంగా, సైనిక పరంగా ఎలాంటి సాయం చేయట్లేదని తెలిపింది. అటు ఇరాన్ వాడుతున్న ఆయుధాలు పూర్తిగా చైనావే అని అమెరికా మరో ఆరోపణ చేస్తోంది. రీసెంట్ గానే భారత సముద్ర జలాల్లో ఇరాన్ కు చెందిన నౌకను అమెరికా ముంచేసింది. భారత సముద్ర జలాల్లోకి వచ్చి మరీ యుద్ధం చేయడం అంటే.. అమెరికా ఆలోచన విధానం ఏంటో అందరికీ స్పష్టంగా అర్థమవుతోంది. ఈ యుద్ధంలోకి రష్యా, చైనాను లాగాలని ట్రంప్ చూస్తున్నారు. అందుకే పదేపదే రష్యా, చైనా పేరు ఎత్తుతున్నారు.

**త్వరలో చమురు సంక్షోభం..**

అటు ఖతర్ ఒక సంచలన ప్రకటన చేసింది. యుద్ధం ఇలాగే కొనసాగితే మరో వారం రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా చమురు సంక్షోభం ఏర్పడుతుందని.. దానివల్ల అన్ని దేశాల ఆర్థిక వ్యవస్థ మీద ప్రభావం పడుతుందని చెప్పింది. గల్ఫ్ దేశాల నుంచి ఆయిల్ దిగుమతి చేసుకునే అతిపెద్ద దేశాల్లో ఇండియా, చైనా, జపాన్, మలేషియా లాంటిది ఉన్నాయి. ఇప్పటికే క్రూడ్ ఆయిల్ ధర విపరీతంగా పెరిగిపోయింది. ఈ దేశాలకు ఆయిల్ లో ఎగుమతి చేసే నౌకలను పేల్చేస్తామని ఇరాన్ చెబుతోంది. అమెరికా కావాలనే ఈ విషయంలో సైలెంట్ గా ఉంటున్నట్లు కనిపిస్తోంది. చైనా, ఇండియా, జపాన్ ఆర్థిక వ్యవస్థ మీద ప్రభావం పడితే అది రాజకీయంగా తనకు కలిసి వస్తుంది అని ట్రంప్ భావిస్తున్నారు. అందుకే ఈ దేశాల విషయంలో ఆయన తటస్థంగా వ్యవహరిస్తున్నారు. కాబట్టి ఈ దేశాలు కూడా యుద్ధంలోకి దిగాలని భావిస్తున్నారు. ఆర్థిక సంక్షోభం ఈ దేశాల్లో ఏర్పడాలని ట్రంపు భావిస్తే ఖచ్చితంగా ఆయా దేశాలు అభ్యంతరం వ్యక్తం చేస్తాయి. అప్పుడు వార్ లోకి ఎంటర్ ఇచ్చే దేశాల సంఖ్య కూడా బాగా పెరుగుతుంది. ఇప్పటికే 20 దేశాలు ఈ వార్ లోకి ఎంట్రీ ఇచ్చేసాయి. మరి ట్రంప్ కోరుకుంటున్నట్లు ఈ దేశాలు కూడా యుద్ధంలోకి ఎంట్రీ ఇస్తాయా లేదా తటస్థంగా వ్యవహరిస్తాయా అనేది చూడాలి.

# అమెరికా, ఇజ్రాయెల్‌తో మోదీ రాజీపడ్డారు

(మొదటి పేజీ తరువాయి)

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** భారత ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. పశ్చిమాసియా సంక్షోభం గురించి పార్లమెంట్‌లో చర్చించడానికి కేంద్ర ప్రభుత్వం ఇష్టపడటం లేదని ఆరోపించారు. పశ్చిమాసియా సంక్షోభం గురించి పార్లమెంట్‌లో చర్చ జరిగితే ప్రధాని మోదీ అమెరికా, ఇజ్రాయెల్‌కు ఎలా రాజీ పడ్డారో బయటపడుతుందని అన్నారు. పశ్చిమాసియాలో పరిస్థితులు దేశ ప్రజలపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని తెలిపారు. అలాగే అక్కడి సంక్షోభం చమురు ధరల పెరుగుదలకు దారితీయవచ్చని అభిప్రాయపడ్డారు. "పశ్చిమాసియా సంక్షోభం భారత ఆర్థిక వ్యవస్థకు పెద్ద నష్టాన్ని కలిగిస్తుంది. స్టాక్ మార్కెట్లలో ఏం జరుగుతుందో మీరు చూశారు. ప్రధాని మోదీ అమెరికా ట్రేడ్ డీల్‌పై సంతకం చేశారు. దీంతో దేశం దెబ్బ తినబోతోంది. అలాగే పశ్చిమాసియా సంక్షోభం గురించి చర్చించడంలో వారికి ఏ సమస్య ఉంది? ఆ తర్వాత మనం ఇతర అంశాలపై చర్చ జరపవచ్చు. పశ్చిమాసియా మన దేశానికి ముఖ్యం





కాదా? ఇంధన ధరలు, ఆర్థిక విధ్వంసం మనకు ముఖ్యమైన చర్చనీయాంశాలు కావా? అవే మనకు ప్రజా సమస్యలు" అని రాహుల్ గాంధీ అన్నారు. పశ్చిమాసియా సంక్షోభాన్ని తాము ముఖ్యమైనదిగా భావిస్తున్నామని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అందుకే ఆ అంశంపై చర్చను కోరుతున్నామని అన్నారు. "కానీ కేంద్ర సర్కార్ పశ్చిమాసియా సంక్షోభం గురించి చర్చ జరిపేందుకు ఇష్టపడడం లేదు. ఎందుకంటే ఆ అంశంపై చర్చ జరిపితే ఇతర విషయాలు బయటకు వస్తాయి. ప్రధాని మోదీ వైఖరి బయటపడుతుంది. మోదీ ఎలా రాజీ పడ్డారు? ఆయనను ఎలా బ్లాక్ మెయిల్ చేస్తున్నారు? వంటి విషయాలు తెలుస్తాయి. అందుకే పార్లమెంట్‌లో పశ్చిమాసియా సంక్షోభంపై చర్చకు కేంద్రం ఇష్టపడడం లేదు. చర్చకు డిమాండ్ చేస్తున్న సమయంలో ప్రధాని మోదీ పార్లమెంట్ నుంచి ఎలా పారిపోయారో మీరు చూశారు. ఒకవేళ పశ్చిమాసియా సంక్షోభంపై చర్చ జరిగితే ప్రధాని మోదీ పార్లమెంట్‌కు రాలేరు" అని రాహుల్ వ్యాఖ్యానించారు. అలాగే వీబీ జీ రామ్ జీ అమలు నేపథ్యంలో కేంద్ర సర్కార్‌పై కాంగ్రెస్ మండిపడింది. ఈ పథకం వివరాలు ఇంకా రూపొందుతున్నాయని, ఇది మోదీ ప్రభుత్వ వేగవంతమైన విధానానికి సరైన ఉదాహరణ అని పేర్కొంది. 'మొదట ప్రకటించండి, తరువాత ఆలోచించండి' అనే విధానాన్ని కేంద్రం అనుసరిస్తోందని మండిపడింది. ఈ మేరకు కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేశ్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. "2025 డిసెంబరులో కేవలం రెండు రోజుల్లోనే మోదీ ప్రభుత్వం లోక్‌సభ, రాజ్యసభలో ఎంజీనరేగా రద్దును బుల్డోజ్ చేసింది.

# ఆ ఇద్దరిపై వేటు తప్పదా?

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ లో ఎట్టకేలకు తీర్పు రిజర్వు అయింది. ఈ కేసులో ఇప్పటికే 8 మంది ఎమ్మెల్యేలకు క్లీన్ ఇచ్చారు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్. అయితే దానం నాగేందర్, కడియం శ్రీహరి విషయంలో మాత్రం ఇంకా తీర్పు ఇవ్వలేదు. ఇప్పటికే రెండు సార్లు వీరిని విచారించిన స్పీకర్.. ఎట్టకేలకు తీర్పును రిజర్వు చేశారు. అతి త్వరలోనే తన తీర్పును వెల్లడించబోతున్నట్టు తెలుస్తోంది. అయితే వీరిద్దరికి సంబంధించిన తీర్పును ఒకేసారి వెల్లడించే అవకాశం ఉంది. చూస్తుంటే ఈ ఇద్దరు ఎమ్మెల్యేలపై వేటు తప్పేలా లేదనిపిస్తోంది. ఎందుకంటే వీరిద్దరి వ్యవహారం లీగల్ గా చాలా సమస్యలు తీసుకువస్తున్నట్టు తెలుస్తోంది. దానం నాగేందర్ స్వయంగా కాంగ్రెస్ బీఫాం మీద ఎంపీగా పోటీ చేశారు. ఇక కడియం శ్రీహరి తన కూతురు కోసం వరంగల్ లో ప్రచారం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ లెక్కన వీరిద్దరూ పార్టీ మారినట్టు ప్రత్యక్ష సాక్ష్యాలు ఎన్నో కనిపిస్తున్నాయి.

# ఇరాన్ కొత్త సుప్రీంగా మొజ్తబా

మరోవైపు ఇరాన్‌తోపాటు లెబనాన్‌లోని హెజ్‌బొల్లా స్థావరాలపై అమెరికా, ఇరాన్ దాడులు మరింత తీవ్రమయ్యాయి. ఇరాన్‌లోని చమురు నిల్వ కేంద్రాలపై దాడుల కారణంగా వెలువడుతున్న పొగలు పర్యావరణానికి పెను ముప్పు అనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ ఎంపిక కొలిక్కివచ్చింది. ఇరాన్‌లోని 88మంది మతగురువులతో కూడిన 'అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్' కొత్త సుప్రీం లీడర్‌గా ఖమేనీ కుమారుడు మొజ్తబాను ఎన్నుకుంది. ఇస్లామిక్ రిపబ్లిక్‌లో అత్యంత రహస్య వ్యక్తిగా పేరొందిన మొజ్తబా ఖమేనీ, ఇరాన్ యుద్ధ వ్యూహంలో ఇప్పుడు కీలక పాత్ర పోషించనున్నారు. శక్తిమంతమైన రివల్యూషనరీ గార్డ్స్ ఆయన ఆదేశాల మేరకు పనిచేస్తాయి. మోజ్తబా ఇప్పటివరకు ఎన్నడూ ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఏ ప్రభుత్వ పదవినీ చేపట్టలేదు. ఇరాన్? సుప్రీం లీడర్?గా మొజ్తబా ఖమేనీ ఎన్నిక కావడం పట్ల ఆ దేశ వ్యాప్తంగా సంబరాలు చేసుకున్నారు. అనేక మంది మద్దతుదారులు వీధుల్లోకి వచ్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. 1969లో మషాద్ నగరంలో జన్మించిన మొజ్తబా, చిన్నతనం నుంచే తన తండ్రి షా పాలనను చూస్తూ పెరిగారు. ఇరాన్-ఇరాక్ యుద్ధంలో రివల్యూషనరీ గార్డ్స్ తరపున పోరాడారు. 1989లో తన తండ్రి అయాతుల్లా ఖమేనీ సుప్రీం లీడర్ అయిన తర్వాత, మొజ్తబా క్రమంగా తన పట్టును పెంచుకున్నారు. 2008 నాటి వికీలీక్స్ పత్రాలు ఆయన్ను తెర వెనుక అసలు అధికారిగా అభివర్ణించాయి. 2005, 2009 ఎన్నికల్లో అహ్మదీ నెజాద్ గెలుపులో మొజ్తబా కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. మరోవైపు ఇరాన్ నాయకత్వంపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఏం జరుగుతుందో చూద్దామని వ్యాఖ్యానించారు. అంతకుముందు ఇరాన్? కొత్త నాయకుడు ఎవరైనా తమ ఆమోదం ఉండాలని, లేకపోతే వారు ఎక్కువ కాలం కొనసాగలేరని ట్రంప్? హెచ్చరించారు. మొజ్తాబా నాయకత్వాన్ని తాను అంగీకరించబోనని ఇప్పటికే ట్రంప్ స్పష్టం చేశారు. అటు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వీడియో సందేశం ద్వారా ఇరాన్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

# కవితకు మళ్లీ నోటీసులు!

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కల్వకుంట్ల కవిత సహా 23 మంది నిందితులకు ఢిల్లీ హైకోర్టు సోమవారం నోటీసులు జారీ చేసింది. రౌస్ అవెన్యూ కోర్టు నిందితులకు ఊరట కలిగిస్తూ ఇటీవల ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సిబిఐ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన కోర్టు, ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ.. తదుపరి విచారణను మార్చి 16వ తేదీకి వాయిదా వేసింది. సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ఇటీవల ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఈ కేసులో నిందితులుగా ఉన్న ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కల్వకుంట్ల కవితతో పాటు మొత్తం 23 మందిపై సీబీఐ అభియోగాలను డిశ్చార్జ్ చేస్తూ వారికి ఊరట కలిగించడం తెలిసిందే. అయితే ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో నిందితులకు అనుకూలంగా రౌస్ అవెన్యూ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సీబీఐ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. కేసు విచారణలో భాగంగా నిందితులపై ఉన్న అభియోగాలను మరింత లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఉందని, కింది కోర్టు నిర్ణయంపై స్టే ఇవ్వాలని సీబీఐ కోరింది. దీనిపై స్పందించిన ఢిల్లీ హైకోర్టు, నిందితులు విచారణకు హాజరు కావాలని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసింది. ఇటీవల రౌస్ అవెన్యూ కోర్టు లిక్కర్ స్కాం కేసులో కీలక వ్యాఖ్యలు చేసింది. దర్యాప్తు సంస్థలు సీబీఐ, ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీట్‌లలోని కొన్ని అంశాలపై స్పష్టత లేదని, సాక్ష్యాధారాల సేకరణలో జాప్యం జరుగుతోందని కోర్టు అభిప్రాయపడింది. కొందరు నిందితులు తమపై ఉన్న కేసులను కొట్టివేయాలని (డిశ్చార్జ్) కోరుతూ దాఖలు చేసిన పిటిషన్లపై రౌస్ అవెన్యూ కోర్టు సానుకూలంగా స్పందించింది. కేవలం ఆరోపణలతో కేసు దర్యాప్తు జరిగిందని, తగినన్ని ప్రాథమిక ఆధారాలు లేకుండా నిందితులను ఎక్కువ కాలం జైల్లో ఉంచడం లేదా విచారణను సాగదీయడం సరికాదని కోర్టు పేర్కొంది. ఈ క్రమంలోనే 23 మంది నిందితులపై ఉన్న అభియోగాలను కోర్టు కొట్టివేస్తూ వారి లిక్కర్ పాలసీ కేసు నుంచి విముక్తి కల్పించింది. సీబీఐ ఇప్పుడు ఈ అంశాలన్నింటినీ ఢిల్లీ హైకోర్టులో సవాలు చేస్తోంది. ఆప్ ప్రభుత్వం హయాంలో జరిగిన లిక్కర్ పాలసీ స్కామ్‌లో భారీగా ముడుపులు చేతులు మారాయని, దీని వెనుక ఉన్న 'సౌత్ గ్రూప్', ఇతర రాజకీయ నేతల ప్రమేయాన్ని నిరూపించడానికి మరింత లోతుగా దర్యాప్తు జరగాలని సీబీఐ వాదిస్తోంది. ఈ కేసు తదుపరి విచారణ మార్చి 16కు ఢిల్లీ హైకోర్టు వాయిదా వేసింది.

# సిలిండర్ బుకింగ్‌లో కీలక మార్పులు

ఒక సిలెండర్ డెలివరీ తర్వాత మరొక సిలిండర్ బుక్ చేయడడానికి కనీస గడువును 21 రోజుల నుంచి 25 రోజులకు కేంద్రం పెంచినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. సిలిండర్లు నిల్వచేసుకోవడం, బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించేందుకు కేంద్రం తాజా నిర్ణయం తీసుకున్నట్టు చెబుతున్నారు. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం వలన కలిగే ఇంధన సరఫరా అంతరాయాలను అధిగమించేందుకు కేంద్రం తాజా చర్యలు చేపట్టింది. చమురు రి÷నైరీలకు ఎల్‌పీజీ ఉత్పత్తిని పెంచాలని, వాణిజ్య అవసరాల కంటే గృహ అవసరాలకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించింది. ఇంతకుముందు 55 రోజులకు సిలిండర్లు బుకింగ్ చేసుకునే వారు ఇప్పుడు 15 రోజుల్లోనే సిలెండర్లు బుక్ చేసుకుంటున్న సందర్భాలు చోటుచేసుకుంటున్నాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

# శ్రీవారికి అపచారం చేస్తే ఊరుకునేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం డోన్ నియోజకవర్గంలోని కొత్తబురుజు గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటించారు. రైతులకు నూతన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పాస్‌పుస్తకాలు, సర్వే రాళ్లపై జగన్ ఫొటోలు ఉండటం ఏంటి అని ప్రశ్నించారు. ఇదేంటని అడిగితే బాధితులపైనే కేసులు పెట్టారని విమర్శించారు. వైసీపీ హయాంలో జరిగిన తప్పులను సరిచేస్తున్నామని చెప్పారు. రికార్డులు తారుమారు చేయకుండా పకడ్బంధీగా పాస్‌పుస్తకాలు ఇస్తున్నామని, క్యూఆర్ కోడ్‌తో పాస్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎవరు తప్పు చేసినా వెంటనే తెలుస్తుందన్నారు. ఒక్కపైసా కూడా అవినీతి లేకుండా పట్టా ఇప్పించే బాధ్యత తమదని స్పష్టం చేశారు. సమస్యలన్నీ పరిష్కరించాకే కొత్త పాక్ బుక్స్ ఇస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఎక్కడా తప్పులు జరగకుండా చూస్తామని సీఎం అన్నారు. గత ఐదేళ్లు దుర్మార్గ పాలన సాగిందని సీఎం విమర్శించారు. ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీవారి ప్రసాదాన్ని కూడా కల్తీ చేశారని సీఎం ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వం తిరుమల పవిత్రతను దెబ్బతీసే ప్రయత్నం చేసిందని విమర్శించారు. సీబీఐ రిపోర్ట్ ఇచ్చినా లడ్డూ కల్తీపై తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తిరుమలపై దృష్టి పెట్టానని సీఎం తెలిపారు. కల్తీ మద్యంతో చాలా మంది చనిపోయేలా చేశారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. హంద్రీనీవాతో తాగునీరు, కుప్పానికి కూడా నీళ్లు ఇచ్చామని చెప్పారు. రాయలసీమలో ప్రతి ఎకరానికి నీళ్లు ఇవ్వాలనేది తన సంకల్పమని పేర్కొన్నారు. మాజీ మంత్రి వివేకాను దారుణంగా చంపారని.. నాన్న లేరు చిన్నాన్న కూడా లేరంటూ డ్రామాలు ఆడారని సీఎం విమర్శించారు. నారాసుర రక్తచరిత్ర అంటూ తన చేతిలో కత్తి పెట్టారని ఆరోపించారు. జగన్ మాటలు నమ్మి 2019లో తనకు ఓటు వేయలేదని చెప్పారు. తప్పును కప్పిపుచ్చుకోవడానికి ఎదురుదాడి చేస్తున్నారని ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేశారు. డబ్బు మీద ఆశతో ఒక్కరి కంటే ఎక్కువ మందిని కనడం లేదని ముఖ్యమంత్రి అన్నారు.

# మూసీ అభివృద్ధిని అడ్డుకోవడం తగదు

మూసీని పునరుద్ధరించకుంటే భవిష్యత్ తరాలు మనల్ని క్షమించవని అన్నారు.. భాజపా ప్రభుత్వాలు గంగా, సబర్మతి, సరయూ నదుల అభివృద్ధిని చేపట్టలేదా? మూసీ అభివృద్ధిని మాత్రం ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు. మూసీ పునరుద్ధరణను వ్యతిరేకించడమంటే రాష్ట్రానికి అన్యాయం చేయడమేనని, దీనివల్ల ఎవరికైనా నష్టం జరిగితే మంచి పరిహారం ఇచ్చి ఆదుకుంటాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. కూకట్‌పల్లి నల్ల చెరువు అభివృద్ధి చూస్తే ఆనందంగా ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైడ్రా పునరుద్ధరించిన కూకట్‌పల్లి నల్ల చెరువును ప్రారంభించి ఆయన మాట్లాడారు. సీఎంగా మీ ముందుకు రావడం ఆనందంగా ఉంది. ఆనాడు ఎంపీగా కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని ఉన్నా నిధులు లేక చేయలేకపోయా. ఇప్పుడు అభివృద్ధికి ఎన్ని నిధులైనా ఇస్తాను. చెరువుల పునరుద్ధరణ వల్ల పేదలకు నష్టం కలిగి ఉండవచ్చు. గతంలో తాను మల్కాజ్‌గిరి ఎంపీగా ఉన్న సమయంలో నిధులు లేక ఈ నల్లచెరువును అభివృద్ధి చేయలేక పోయినట్లు రేవంత్ రెడ్డి వెల్లడించారు. కూకట్‌పల్లిలో ప్రస్తుతం నల్లచెరువు అభివృద్ధిని చూసి స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్‌ను 100 శాతం అభివృద్ధి చేస్తానన్నారు. కూకట్‌పల్లిలో నల్లచెరువును హైడ్రా పునరుద్ధరించగా,సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం నల్లచెరువుకు గంగా హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేస్తామన్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత అభివృద్ధి తో పాటు సంక్షేమంపై దృష్టి పెడతామని తెలిపారు. ఏ పేదవాడి ఇళ్లు కూలగొట్టే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. చెరువుల పునరుద్ధరణలో నిర్వాసితులకు న్యాయం చేస్తామని ప్రకటించారు.

## రైతుబంధు పథకం బంద్...

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి ఏడాదికి రూ. వెయ్యి కోట్లు పంపడమే రాహుల్ బంధు పథకమని ఆయన అభివర్ణించారు. సంవత్సరానికి రూ.1000 కోట్లు కప్పం కట్టి తన పదవిని సీఎం రేవంత్ రెడ్డి కాపాడుకొంటున్నారని ఆరోపించారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో కేటీఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఆయన ఘనంగా సన్మానించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇళ్లు కూలగొట్టడమేనా అని ప్రశ్నించారు. మూడో పంటకు రైతు బంధు వేయాలన్నారు. కానీ నేటికి మూడో నెల వచ్చిన రైతు బంధు వేయడం లేదని రేవంత్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్థిక కష్టాలు ఉన్న మాట నిజమైతే రూ.లక్షన్నర కోట్లతో మూసి సుందరీకరణ ఎవరు చేయమన్నారంటూ రేవంత్ ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు.

## ఎనిమిదేళ్ల యుద్ధానికైనా సిద్ధం

ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఘయీ ఆరోపించారు. ఇరాన్‌కు చెందిన అపార చమురు సంపదపై నియంత్రణ కోసమే అమెరికా ఈ యుద్ధం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇరాన్‌ను బలహీనపర్చి, దేశ సార్వభౌమత్వానికి భంగం కలిగించడమే లక్ష్యంగా అమెరికా, ఇజ్రాయెల్ పనిచేస్తున్నాయని మండిపడ్డారు. ఆ రెండు దేశాలు కలిసి దాడులు చేయడానికి ముందు కూడా, చాలా విడతల దౌత్య చర్చల్లో ఇరాన్ పాల్గొందని ఇస్మాయిల్ బఘయీ గుర్తుచేశారు. ఇప్పుడు అమెరికా, ఇజ్రాయెల్‌లు తమ సైనిక చర్యను సమర్థించుకునేలా ప్రకటనలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## హోటళ్లపై సివిల్ సప్లై అధికారుల దాడులు

### 12 గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు స్వాధీనం





**రామకృష్ణాపూర్, మార్చి 18: (క్రైమ్ మిర్రర్) :** పట్టణంలోని హోటళ్లలో గృహ అవసరాలకు కేటాయించిన గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో సివిల్ సప్లై అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని బి-జోన్ , ఏ-జోన్ ప్రాంతంలోని పలు హోటళ్లలో తనిఖీలు చేపట్టి మొత్తం 12 గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం గృహ వినియోగానికి మాత్రమే కేటాయించిన ఎల్పీజీ సిలిండర్లను హోటళ్లలో వాణిజ్య అవసరాలకు ఉపయోగించడం నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. ఈ ఉల్లంఘనపై సంబంధిత వ్యాపారులపై 6(ఏ) కింద కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న సిలిండర్లను సంబంధిత గ్యాస్ ఏజెన్సీలకు అప్పగించి పూర్తి నివేదికను జాయింట్ కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు తెలిపారు.ఈ దాడుల్లో మంచిర్యాల అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి ఎం.వేణుగోపాల్, సివిల్ సప్లై ఇన్స్పెక్టర్లు మురళి, భూమేష్ పాల్గొన్నారు.




## బాలానగర్ పోలీస్ స్టేషన్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర గొప్పది

### బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, సీఐ నరసింహారాజు

**బాలానగర్, మార్చి 09 (క్రైమ్ మిర్రర్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని బాలానగర్ పోలీస్ స్టేషన్లలో మహిళా దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మహిళా సాధికారత, భద్రత, సమాజంలో మహిళల పాత్రను గుర్తిస్తూ బాలానగర్ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ నర్సింహా రాజు ఆధ్వర్యంలో మహిళా పోలీస్ అధికారులను బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి ఘనంగా సన్మానించారు.అనంతరం ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ నేరాల నియంత్రణలో మహిళల పోలీసుల కృషిని, తెగింపును, నాయకత్వ లక్షణాలను, సమాజ రక్షణలో వారి నిబద్ధతను సామర్థ్యాన్ని అభినందిస్తూ ప్రశంసలు అందించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ నర్సింహా రాజు మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి రంగంలో మహిళలు ముందుకు రావడం ఆనందదాయకమని తెలిపారు. మహిళలు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఎస్ఐ సరితా రెడ్డి, సిబ్బంది శ్వేత, స్వాతి, నావనీత, అంజలి, మాధవి, అరుణ, శ్రీదేవి, చంద్రకళ, జీఎంఆర్ మహిళా సిబ్బంది ఆనందంగా పాల్గొని అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

## మిర్యాలగూడలో జాతీయ స్థాయి నాటకోత్సవాలు ప్రారంభం

### సంస్కృతి, కళలను కాపాడుకోవాలి -- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి




మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మార్చి 9: సంస్కృతి, కళలు నెమ్మదిగా అంతరించిపోతున్న నేపథ్యంలో వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. నేటి తరానికి పూర్వీకుల కళా సంప్రదాయాలు, సాంస్కృతిక విలువలు తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.సోమవారం రాత్రి మిర్యాలగూడలోని కళాభారతి ఆడిటోరియంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ, మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి నాటక, పద్య నాటిక, సాంఘిక నాటక నృత్యోత్సవాలను జ్యోతి వెలిగించి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళలను పునరుజ్జీవింపజేయడానికి కళాకారులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.మిర్యాలగూడలో ఆడిటోరియంను దశలవారీగా అన్ని హంగులతో నిర్మించామని తెలిపారు. సూర్యాపేట, నల్లగొండ ఆడిటోరియంల నిర్వహణను ప్రైవేట్ సంస్థలకు అప్పగించిన విషయాన్ని ప్రస్తావిస్తూ, వాటిని మునిసిపాలిటీ లేదా ప్రభుత్వమే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సాంస్కృతిక శాఖ డైరెక్టర్‌ను కోరనున్నట్లు తెలిపారు. ఆడిటోరియం నిర్మాణం చేసిన అసలు ఉద్దేశ్యం నెరవేరేలా చూడాలని అన్నారు.ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..ఆడిటోరియంలో అవసరమైన అన్ని సౌకర్యాల కోసం కోటి రూపాయలు కేటాయించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్, సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, మున్సిపల్ చైర్మన్ చిలుకూరు సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష--నవీన్, మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్, మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం అధ్యక్షుడు పి. రామావతారం, కార్యదర్శి పులి కృష్ణమూర్తి, కోశాధికారి పి. వెంకటలక్ష్మీనారాయణ శర్మ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో జడ్చర్ల (మహబూబ్‌నగర్)కు చెందిన నవజ్యోతి కళామండలి బృందం 'కల్యాణ మండోదరి' పద్యనాటకాన్ని ప్రదర్శించి ప్రేక్షకులను అలరించింది. రచయిత తడకమళ్ల రామచంద్రరావు రచించిన నాటకాల పుస్తకాలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. అనంతరం కళాకారులకు స్మారక చిహ్నాలు అందజేశారు.



# మాడ్గుల మండలంలో 'నిధుల' దారి మళ్లింపు..

### స్పెషల్ ఆఫీసర్ పాలనలో పారదర్శకత కరువు

**రంగారెడ్డి జిల్లా(క్రైమ్ మిర్రర్):** ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామ పంచాయతీలే అభివృద్ధికి పునాది. కానీ రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలంలో పరిస్థితి అందుకు భిన్నంగా తయారైంది. ప్రస్తుతం మండలంలోని పలు గ్రామాల్లో, ప్రజాప్రతినిధులు లేకపోవడంతో స్పెషల్ ఆఫీసర్ పాలన కొనసాగేటి విషయం అందరికి తెలిసినదే.. అయితే ఈ పాలనలో నిధుల దుర్వినియోగం, పారదర్శకత లోపంపై గ్రామస్తుల నుండి, వస్తున్న ఫిర్యాదులు తీవ్ర కలకలం రేపుతున్నాయి.

**పర్యవేక్షణ కరువు.. నిధుల దోపిడీ!**

మాడ్గుల మండలంలోని పలు పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో నిధులు ఇష్టానుసారంగా ఖర్చవుతున్నాయనేది ప్రధాన ఆరోపణ. నిబంధనల ప్రకారం, గ్రామపంచాయతీ నిధులను కేవలం గ్రామాభివృద్ధి పనులకే ఖర్చు చేయాలి. కానీ క్షేత్రస్థాయిలో వాస్తవాలు భిన్నంగా ఉన్నాయి. రికార్డుల్లో చూపిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో కనీస అభివృద్ధి పనులు కూడా జరగడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామానికి అవసరం లేని పనుల పేరుతో, ఎటువంటి బిల్లులు లేని కాగితపు పనులపై, పెద్ద ఎత్తున నిధులు డ్రా చేస్తున్నారని తెలుస్తోంది. ప్రజాప్రతినిధులు లేకపోవడంతో, ప్రశ్నించే నాథుడు




లేదన్న ధీమాతో కార్యదర్శులు నిధుల వినియోగంలో, ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రజల సంక్షేమం కోసం, గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే నిధులు ఇలా అక్రమంగా ఖర్చువ్వడం దారుణమని, స్థానిక ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. గత కొన్ని నెలలుగా జరిగిన ప్రతి రూపాయి ఖర్చుపై, ఉన్నతాధికారులతో తనిఖీలు నిర్వహించాలని, ఏయే పనులకు, ఎంతెంత నిధులు ఖర్చు చేశారో గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచాలని,

- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిధుల దుర్వినియోగానికి పాల్పడిన కార్యదర్శులపై, పర్యవేక్షణ లోపించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.
- పాలనా సౌలభ్యం కోసం పెట్టిన స్పెషల్ ఆఫీసర్ వ్యవస్థే, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతుండటం చర్చనీయాంశంగా మారింది. జిల్లా స్థాయి ఉన్నతాధికారులు ఇప్పటికైనా రంగంలోకి దిగి, మాడ్గుల మండలంలోని పలు పంచాయతీ ఆర్థిక లావాదేవీలపై, ఆడిట్ నిర్వహిస్తారా? లేక ఈ అక్రమాలు ఇలాగే కొనసాగుతాయా? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.
- అభివృద్ధికి కేటాయించిన నిధులు, అవినీతిపరుల జేబుల్లోకి వెళ్లకుండా అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ప్రజల సొమ్ము దుర్వినియోగం కాకుండా ఉండాలంటే తక్షణమే విచారణ జరిపి, పారదర్శకతను నెలకొల్పాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# వెలుగుమట్ల బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం

### భూదాన్ భూముల్లో ఇల్లు కూల్చిన చోటనే పట్టాలు ఇవ్వాలి

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూమిలో పేదల గృహాలను అక్రమంగా కూల్చివేసి వారిని ప్రభుత్వం నిరాశ్రయులు చేయగా వారికి అండగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఖమ్మంలో పర్యటించి వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా భూబాధితులకి మద్దతుగా బిసి ఎస్సి ఎస్టి జాక్ చైర్మన్ విశారదన్ మహారాజ్ ఆధ్వర్యంలో ఖమ్మం అంబేద్కర్ సెంటర్లో భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో భూధాన్ భూముల్లోనే ఇండ్లు కూల్చివేసిన స్థలంలోనే ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పేదల ఇండ్లను నోటీసులు లేకుండా కూల్చి వేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు.ప్రభుత్వం తక్షణమే వారందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఖమ్మం జెడ్పీ సెంటర్ లో



ఆందోళన చేస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తో ఖమ్మం ఆర్డీవో చర్చలు జరిపారు. కలెక్టర్ వచ్చి వెలుగుమట్ల బాధితులకు అదే స్థలంలో ఇంటి పట్టాలు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని స్పష్టం చేసిన కల్వకుంట్ల కవిత ధర్నాలో పోలీసులకు నాయకులు మధ్య తోపులాట జరిగింది బాధితులు మహిళా పోలీసులపై దాడికి దిగారు. మహిళా కానిస్టేబుళ్లు లేకుండానే కవిత తో పాటు పలువురు మహిళల అరెస్టు చేశారు. పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన జాగృతి నాయకులుఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ కు



కల్వకుంట్ల కవిత, రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ కు వెలుగుమట్ల బాధితులు, జాగృతి నాయకుల తరలించారు.ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర అధ్యక్షులు రాఘవేంద్ర ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శి పొడకంటి రాంబాబు గుడిసె బాలయ్య దుర్గాప్రసాద్ మహారాజ్ డిఎస్పి రాష్ట్ర కార్యదర్శి బసవయ్య మహారాజ్ సంగమేశ్వరరావు ఖమ్మం జిల్లా డీఎస్పీ నాయకులు జేఏసీ నాయకులు ప్రజాసంఘా నాయకులు జాగృతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మేరా యువ భారత్ అధ్వర్యంలో ఘనంగా ముగిసిన జిల్లా స్థాయి క్రీడా పోటీలు



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా :** ఖమ్మం, మేరా యువ భారత్ (యువజన మరియు క్రీడా మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం) ఆధ్వర్యంలో సయ్యద్ యూత్ క్లబ్ వారు జిల్లా స్థాయి క్రీడా పోటీలను సర్దార్ పటేల్ స్టేడియం నందు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా యువతులకు తాడు గుంజడం, పరుగు పందాలు మరియు షటిల్ నిర్వహించారు. యువకులకు అదే విధంగా కబడ్డీ, పరుగు పందాలు మరియు షటిల్ నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన యువతీ యువకులకు బంగారు మరియు వెండి పతకాలతో పాటు అభినందన పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మేరా యువ భారత్ అకౌంట్స్ మరియు ప్రోగ్రాం అధికారి కమరతపు భానుచందర్ గారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని, మేరా యువ భారత్ వారు యువత కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎటువంటి రుసుము లేకుండా యువతకు ఉచితంగా క్రీడా పోటీలు కూడా నిర్వహిస్తున్నారని, మేరా యువ భారత్ ప్లాట్ఫామ్ 18 నుంచి 29 సంవత్సరాల వయసు గల యువతని ప్రోత్సహిస్తుందని, విద్యార్థులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగించుకొని గొప్ప స్థాయికి వెళ్లాలని మీకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. భానుచందర్ గారి చేతుల మీదుగా విజేతలు బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ యూత్ క్లబ్ అధ్యక్షుడు సయ్యద్ షారుఖ్ ఇమ్రాన్ కెసిఆర్ నగర్ యూత్ క్లబ్ అధ్యక్షుడు బి. మురళీకృష్ణ మరియు ఎస్.కె లాల్ అహ్మద్, పిడి సునీత, యూనిస్ పాల్గొన్నారు.

## గ్యాస్ ధరల పెంపు ఉపసంహరించాలి

### సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు




మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మార్చి 9: వంటగ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం వై. పద్మ అధ్యక్షతన సీపీఐ కార్యాలయంలో జరిగిన మండల సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో విఫలమైందని, దీంతో సామాన్య ప్రజలపై భారీ భారం పడుతోందని అన్నారు. రోజురోజుకు ధరలు పెరగడంతో ప్రజలు జీవనోపాధి సాగించడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ ధరల పెంపు పేద, మధ్యతరగతి కుటుంబాలకు భారంగా మారిందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి గ్రామీణ ప్రాంతాల్లో ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు వెంటనే ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. మిర్యాలగూడ సమీపంలోని పందిళ్లపల్లి చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేయాలని గత ప్రభుత్వం బడ్జెట్ కేటాయించిందని, చెరువు చుట్టూ రహదారి నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు.చెరువు హద్దులను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుని, అవసరమైతే హైడ్రా ద్వారా ఆక్రమణలను తొలగించాలని అన్నారు. రైతులకు యూరియా సరఫరాను సులభతరం చేయడానికి ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని రద్దు చేసి నేరుగా అధికారుల ద్వారా అందించాలని డిమాండ్ చేశారు.సమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, సీపీఐ మండల కార్యదర్శి అంజనపల్లి రామలింగం, మహిళా సమాఖ్య నాయకులు ఎర్రబోతు పద్మ, ఎస్‌కే షమీం, బంటు రాజేశ్వరి, గోగుల యాదగిరి, గువ్వల మట్టయ్య, సాలె జగన్, లక్ష్మమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి

## యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**యాదాద్రి భువనగిరి జిల్లా, మార్చి 9, క్రైమ్ మిర్రర్:** రానున్న వేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకుని తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగానే ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు.సోమవారం మినీ మీటింగ్ హాల్ లో సమావేశంలో జిల్లాలో మంచి నీటి సరఫరాపై ఆర్ డబ్ల్యుయస్, మిషన్ భగీరథ, హెచ్ యం డబ్ల్యూ యస్, యస్ ఈ పబ్లిక్ హెల్త్ సంబంధిత శాఖల అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు తో కలసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లడుతూ...మల్లన్న సాగర్ నుండి ఘన్ పూర్ వరకు 210 కోట్ల రూపాయలతో మంజూరైన పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వేసవిని దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు.జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ తాగునీటి సరఫరాకు అంతరాయం తలెత్తకుండా అంకితభావంతో పని చేయాలని, నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను కోరారు . త్రాగు నీటి సరఫరా నిమిత్తం మిషన్ భగీధర ద్వారా అందుబాటులో ఉన్న నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. ఏదైనా నివాస ప్రాంతంలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలు ఉన్నట్లు గమనించిన వెంటనే, ముందస్తుగానే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. అన్ని గ్రామాలలో ఉన్న చేతి పంపులు, సింగల్ ఫేస్ మోటర్లు, త్రీఫేస్ మోటర్లు, ఓపెన్ వెల్స్ అన్నీ కూడా పనిచేసే విధంగా చూసుకోవాలన్నారు.త్రా గునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు చేపడుతున్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలన్నారు. నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించేలా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలన్నారు. నీటి ఎద్దడి నెలకొనేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలలో ప్రత్యామ్నాయ వనరుల ద్వారా నీటిని సరఫరా చేసేలా ప్రణాళికలు రూపొందిచలన్నారు.వేసవి సీజన్లో ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే, తక్షణమే స్పందించి చర్యలు చేపట్టేవిధంగా అధికారులను, క్షేత్ర స్థాయిలో సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ యస్. ఈ కృష్ణయ్య, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కరుణాకరన్,యస్. ఈ పబ్లిక్ హెల్త్ వెంకటేశ్వర్లు, హెచ్ఎండబ్ల్యూఎస్ బి జి యం శశాంక్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# మహిళలకు బహుమతులు అందజేసిన దైద రవీందర్

**నకిరేకల్ క్రైమ్ మిర్రర్:** నకిరేకల్ ఆఫీసర్స్ కాలనీ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగామహిళా సోదరీమణులతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి మహిళలు నిర్వహించుకున్న పోటీలకు బహుమతులు అందజేసిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు గార్లపాటి రవీందర్ రెడ్డి నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు మహిళా సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్ పేట్ సర్కిల్-16, డిప్యూటీ కమీషనర్ సరస్వతి అధ్వర్యంలో ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు బడంగ్ పేట్ సర్కిల్-16 పరిధిలో అన్నీ డివిజన్లలో ప్రభుత్వ పాఠశాల, కళాశాలలు, డ్వాక్రా భవనాలు, బస్తి దవఖానాల పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది. అల్మాస్ గూడ లోని సిఎంఆర్ కాలనీలో పర్యటించి కాలనీ వాసులతో మీ యొక్క చెత్తను వేరు చేసి స్వచ్ఛ ఆటో లకు వేయాలని అలాగే మీ యొక్క ఆస్తి పన్నును సకాలంలో చెల్లించగలరని తెలియజేశారు.

# నూతన పెన్షన్ల మంజూరిలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం : ఎస్ వీరయ్య

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

క్రైమ్ మిర్రర్ వలిగొండ:రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా అనేకమంది వికలాంగులు,వృద్ధులు,వితంతువులు ఎదురుచూస్తున్న నూతన పెన్షన్ల మంజూరిలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వైఫల్యం చెందిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్యవిమర్శించారు.సోమవారం వలిగొండ మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం వాకిటి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ తో కలిసి పాల్గొన్న ఆయన మాట్లాడుతూ,రాష్ట్రంలో అనేకమంది పెన్షన్ కు అర్హత కలిగి ఉన్నప్పటికీ ప్రభుత్వం నూతన పెన్షన్లు మంజూరు చేయకపోవడంవల్ల వృద్ధులు వికలాంగులు మరియు వితంతు మహిళలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే నూతన పెన్షన్లను జాప్యం చేయకుండా మంజూరు చేయాలని,అదేవిధంగా ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా వికలాంగులకు 6,000 వృద్ధులకు 4,000 పెన్షన్ పెంచుతామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ మాట్లాడుతూ నత్త నడకన,కొనసాగుతున్న ధర్మారెడ్డిపల్లి కాలువ మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేసి వచ్చే పంటకు రైతాంగానికి నీరునందించాలని,ప్రభుత్వం అధికారులు కాల్వ మరమ్మత్తు పనులను పూర్తి చేసేందుకు వెంటనే ఇరిగేషన్ జిల్లా మరియు డివిజన్ అధికారులు పరిశీలన చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, కూర శ్రీనివాస్,కందడి సత్తిరెడ్డి,మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య,చీర్క శ్రీశైలం రెడ్డి,కర్ణకంటియాదయ్య,దుబ్బలింగం, కవిడే సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలి...





## మాజీ సర్పంచ్ కట్టెల బిక్షపతి

## టిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ నలపరాజు స్వామి

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 09(క్రైమ్ మిర్రర్):** పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని సర్వేలు మాజీ సర్పంచ్ కట్టెల బిక్షపతి, బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ నలపరాజు స్వామి తెలిపారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిలివేరు యాదగిరి సహకారంతో ఏర్పాటు చేసిన 10 వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి ని పంపిణి కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థులు క్రమశిక్షణ తో మెలిగి జీవితం లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. సిలివేరు యాదగిరి మాట్లాడుతూ... ఇదే పాఠశాలలో చదువుకుని ఇంత వరకు వచ్చానాని గుర్తు చేశారు. పాఠశాల విద్యార్థుల కు సహాయ సహకారం అందించడానికి ఎల్లప్పుడూ ముందు ఉంటామని అన్నారు. అదేవిదంగా 10 వ తరగతి లో అధిక మార్కులు సాధించిన విద్యార్థి కి రూ. 5వేలు, ద్వితీయ స్థానం లో నిలిచిన వారికీ రూ. 3 వేల ను అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, వార్డ్ సభ్యులు బోయ చందు, ఈసం శేఖర్, ఈసం గీతా రామ కృష్ణ, వీరమల్ల నరసింహ, బిఆర్ఎస్వి మునుగోడు ఇంచార్జి నలపరాజు రమేష్, మాజీ వార్డ్ సభ్యులు పగిళ్ల రవీందర్, సీనియర్ నాయకులు కట్టెల మల్లేష్, కట్టెల సత్యం,తెలుకుంట్ల సంజయ్, సుర్వి లింగ స్వామి, సికిలమెట్ల గణేష్, సిలువేరు శంకర్, సికిలమెట్ల రాజు, నాంపల్లి లింగ స్వామి, దుబ్బాక భరత్, సిలివేరు రఘుపతి, పగిళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



యాదాద్రి జిల్లా,మార్చి 9, క్రైమ్ మిర్రర్: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 46 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 24,గ్రామీణాభివృద్ధి శాఖ 5 మున్సిపాలిటీ 4,హౌసింగ్ 2, సూపర్ డెంటెంట్ ఆఫ్ పోలీస్ 2 డివిజనల్ పంచాయతీ 2 సర్వే ల్యాండ్,జిల్లా సంక్షేమ , యస్ డి సి, ఈ ఈ ఇరిగేషన్, ఆర్ టి సి, విద్యా, రోడ్లు, భవనాలు శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సి.ఈ.ఓ శోభ రాణి గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# హఫీజ్ పేట్ డివిజన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలి..

## కైతాపురం జితేందర్ బీజేపీ అధ్యక్షులు హఫీజ్ పేట్ డివిజన్..



శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ : హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలోహఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యపై ,హఫీజ్ పేట్ కార్యాలయం, ప్రజావాణిలో సోమవారం రోజు వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ జనరల్ మేనేజర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది,హఫీజ్ పేట్ డివిజన్, హుడా కాలనీ విద్యా వాణి హై స్కూల్ వద్ద కొత్తగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ , తక్కువ సైజ్ మట్టి పైపులతో వేస్తున్న సందర్భంగా , డ్రైనేజ్ లైన్ సిమెంట్ పైపులతో 2 ఫీట్ల సైజ్ డ్రైనేజ్ లైన్ వెయ్యాలి అని తెలపడం జరిగింది,హఫీజ్ పేట్ డివిజన్ జనప్రియ అపార్ట్ మెంట్ ఐదవ ఫేస్, ఇంజనీర్ ఎంక్లేవ్ , హఫీజ్ పేట్ విలేజ్ , సాయి నగర్ , యూత్ కాలనీలో వివిధ ప్రధాన కూడలి వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలి అని ప్రజావాణిలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్, డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు ప్రసాద్ పాత్రో , బీజేపీ డివిజన్ కార్యదర్శి సుబ్బారావు , బీజేపీ నాయకులు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మెస్ ఛార్జీలు పెంచాలని విజయవాడ ధర్నా చౌక్ లో పాల్గొన్న గోపి రజక

## బీసీ ల ధర్నాకు మద్దతు తెలిపిన కొంకటి లక్ష్మణ్, కొంకటి సంతోష్,సిహెచ్ బస్వరాజు

**విజయవాడ, మార్చి 09(క్రైమ్ మిర్రర్):** విజయవాడ ధర్నా చౌక్ లో సోమవారం తెలంగాణ రాష్ట్రం తరపున ధర్నాలో పాల్గొన్న రిటైర్డ్ డీజీపీ పూర్ణ చంద్రరావు,బీఎస్పీ రాష్ట్ర సీనియర్ నాయకులు కొంకటి లక్ష్మణ్, కొంకటి సంతోష్ కుమార్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ బస్వరాజు హాజరయ్యారు. బీఎస్పీ రాష్ట్ర సీనియర్ నాయకులు కొంకటి లక్ష్మణ్ ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఏ ఉద్యమం జరిగిన కలిసి పనిచేయాలని సూచిస్తూ మీరు విజయవాడలో ధర్నా చౌక్ లో "బీసీ హాస్టల్స్ విద్యార్థుల ఆకలి కేకలు" లకు సంపూర్ణ మద్దతు ఉంటుందని కొంకటి లక్ష్మణ్ అన్నారు. బీసీ హాస్టల్ లోని విద్యార్థుల హాస్టల్ మెస్ చార్జీలు పెంచాలని, శాస్వత భవనాలు కట్టాలని, కాస్మోటిక్స్ చార్జీలు పెంచాలని, హాస్టల్ లో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని న్యాయమైన డిమాండ్స్ ను తక్షణమే పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఉప్పర నాగేశ్వరరావు అన్నారు.



# తెలంగాణ గురుకుల పాఠశాల సర్వేలులో ఎం.జి.రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ స్కాలర్ షిప్ మహోత్సవం





**సంస్థాన్ నారాయణపురం, మార్చి (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ గురుకుల పాఠశాల, దివంగత మాదిరెడ్డి గణపతి రెడ్డి ఆశయాలను నిజం చేస్తూ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులకు అండగా నిలవడమే లక్ష్యంగా ఎం.జి. రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్ పంపిణీ కార్యక్రమం, యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం, సర్వేలు గ్రామంలో గురుకుల పాఠశాల లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాదిరెడ్డి సుమనా రెడ్డి మాట్లాడుతూ "నా భర్త గణపతి రెడ్డి ఈ పాఠశాల నుండే చదువుకుని గొప్ప స్థాయికి ఎదిగారు. 'విద్యే పేదరికాన్ని జయించే ఆయుధం' అని ఆయన బలంగా నమ్మేవారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ, ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ విద్యార్థి చదువు ఆగిపోకూడదనే ఉద్దేశంతోనే ఈ స్కాలర్‌షిప్‌లను అందజేస్తున్నాం" అని భావోద్వేగంతో పేర్కొన్నారు. విజేతల వివరాలు నగదు పురస్కారాలు అత్యంత పారదర్శకంగా నిర్వహించిన రాత పరీక్ష,విద్యా ప్రతిభ ఆధారంగా విజేతలను ఎంపిక చేశారు. వీరితో పాటు ప్రతిభ కనబరిచిన మరో 9 మంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి గా ఒక్కొక్కరికి ?1,000/- చొప్పున అందజేసి సత్కరించారు. పాల్గొన్న ప్రముఖులు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు మాధవ రెడ్డి (అమెరికా), మురళీధర్ (కెనడా), రాధిక చొరవతో ఏర్పాటు చేసిన ఈ సభలో పలువురు పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు.ట్రస్ట్, అలుమ్ని బృందం: ఎన్. పురుషోత్తం రెడ్డి అలుమ్ని ట్రెజరర్, బద్రి, ఎం. ప్రవీణ్.పాఠశాల ఉపాధ్యాయ బృందం కె. కవిత, ఎ. అశోక్ డిప్యూటీ వార్డెన్,బి. సైదులు, యు.కె. మానస ఆర్ట్స్ టీచర్,ముగింపు ట్రస్ట్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమంలో సర్వేల్, విద్యార్థులకు ఎంతో స్ఫూర్తినిచ్చింది. భవిష్యత్తులో మరిన్ని విద్యా, సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని ట్రస్ట్ ప్రతినిధులు హామీ ఇచ్చారు. విద్య ద్వారా సాధికారత సాధ్యమని ఈ కార్యక్రమం మరోసారి నిరూపించింది.

**ర్యాంక్ విద్యార్థి పేరు పురస్కారం**

ప్రథమ బహుమతి బి. హరిప్రసాద్ 25,000/-
ద్వితీయ బహుమతి మూడవత్ తరుణ్ 15,000/-
తృతీయ బహుమతి ఎన్. దిలీప్ కుమార్ 10,000/- అందజేశారు.



## సమాజాభివృద్ధిలో మహిళా సేవలు అమూల్యమైనవి

**చౌటుప్పల్.మార్చి క్రైమ్ మిర్రర్ :** సమాజ అభివృద్ధికి, కుటుంబ వ్యవస్థ బలోపేతానికి మహిళలు చేస్తున్న సేవలు అమూల్యమైనవి కానుగు వెంకటయ్య అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను సంఘ భవనము నందు ఘనంగా నిర్వహించారు. పారిశుద్ధ కార్మికురాలు గుండేటి పారిజాత, గాయని కోణం వినోద లను శాలువాలతో, క్యాష్ అవార్డుతో ఘనంగా సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు విద్య,ఉపాధి, రాజకీయ వ్యాపారాలు వంటి ప్రతి రంగంలో ముందంజలో ఉండి సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని తెలిపారు. ముమ్ముందు తాము ఎంచుకున్న వృత్తిలో అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు భీమిడి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కానుగుల వెంకటయ్య, జిల్లా కార్యదర్శి బాతరాజు ఆగయ్య, మండల ఉపాధ్యక్షులు నారగోని కృష్ణగౌడ్, మహిళా ప్రతినిధి బద్ధం వసంత, చొల్లేటి రాజయ్య, లక్ష్మీనారాయణ, లక్ష్మయ్య, రమేష్, మండల కార్యవర్గ సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ప్రేమించిన వ్యక్తి మోసం చేశాడని యువతి ఆత్మహత్య



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఎం తుర్కపల్లి గ్రామానికి చెందిన ముంత స్వామి కూతురు ముంత మమత తాను ప్రేమించిన వ్యక్తి మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన మార్ల మచ్చ గిరి తనను ప్రేమించి వేరే అమ్మాయిని పెళ్లి చేసుకోవడానికి సిద్ధమవుతున్నాడని, మనస్థాపానికి గురై సూసైడ్ నోట్ రాసి ఇంట్లోఎవరు లేని సమయంలో సీలింగ్ ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది.అమ్మాయి తండ్రి ముంత స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ యుగేందర్ గౌడ్ తెలియజేశారు .



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్ పర్సన్

**చౌటుప్పల్.మార్చి . క్రైమ్ మిర్రర్ :** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు ఏళ్ల ప్రదీప్ రెడ్డి వివాహ వేడుకలకు ఆదివారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి సాయిలు,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ప్రతినిధి పెద్దగోని మౌనిక గౌడ్,జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ పెద్దగోని రమేష్ గౌడ్,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాదాని గోపాల్,17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.కె యూసుఫ్,తాజ్ పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో మహిళలది స్ఫూర్తిదాయక పాత్ర: సర్పంచ్ రమాదేవి

మునుగోడులో మహిళ దినోత్సవ వేడుకలు

పంచాయతీ కార్మికులను సన్మానించిన సర్పంచ్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్



**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** గ్రామ అభివృద్ధిలో మహిళలది కీలక పాత్ర అని సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ అన్నారు..మునుగోడు మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ ఆధ్వర్యములో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు..మహిళ కార్మికులను,అంగన్వాడి,మరియు ఆశా వర్కర్లను,గ్రామస్తులను,మహిళా డాక్టర్ లను సర్పంచ్ పాలకూరి రమాదేవి శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రోత్సహించారు..కేక్ కట్ చేసి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.సమాజ నిర్మాణంలో స్ఫూర్తిదాయక పాత్ర పోషించేది మహిళలే అన్నారు..మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సర్పంచ్ ఆకాంక్షించారు..గ్రామ పంచాయతీ ఆవరణలో చిన్నాపెద్ద తేడా లేకుండా అందరినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చి ఐకమత్యంతో మొట్టమొదటిసారిగా సర్పంచ్ పాలకూరి రమాదేవి మహిళా దినోత్సవ వేడుకలు జరపడం మాకు చానా ఆనందంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడమే కాకుండా సమాజంలో వారి స్థానాన్ని మరింత బలోపేతం చెస్5హయన్నారు.ఈ... కార్యక్రమములో మహిళ డాక్టర్ సరళ మేడం,సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి,వార్డు సభ్యులు,అంగన్వాడి టీచర్లు,ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## శంకర్ పల్లి మండలం పర్వేద గ్రామంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు

**పాల్గొన్న సర్పంచ్ సురేందర్ గౌడ్, ఉప సర్పంచ్ సునీత వెంకట్ రెడ్డి**





**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్ పల్లి మండలం పరివేద గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సురేందర్ గౌడ్, ఉప సర్పంచ్ సునీత వెంకట్ రెడ్డి లు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కూడా మహిళలను గౌరవిస్తున్నదని తెలిపారు. ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళలు జరుపుకుంటున్నారని చెప్పారు. ఈ మహిళా దినోత్సవాన్ని గ్రామంలో మహిళలతో ఆటలు పాటలతో సంతోషంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం గ్రామపంచాయతీ కార్యదర్శి వసంత, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మంజుల, పద్మజ, పుష్పమ్మ, పర్వేద పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింగ్ రావు, కవిత, మహిళా సంఘాల సభ్యులు పావని, మమత, అంగన్వాడీ టీచర్ వై. అనసూయ, ఆశా వర్కర్లు, ఎం బి ఫౌండేషన్ మంగ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ

మాజీ సర్పంచ్ ఆధ్వర్యములో మహిళ దినోత్సవ వేడుకలు


సర్పంచ్ ని, మహిళ వార్డ్ సభ్యులను సన్మానించారు.





**సంస్థాన్ నారాయణపురం మార్చ్ 08 (క్రైమ్ మిర్రర్):** మహిళలతోనే సమాజ అభివృద్ధి అని మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ అన్నారు.. నారాయణపురం గ్రామ మాజీ సర్పంచ్ నరసింహ ఆధ్వర్యములో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఘనంగా జరుపుకున్నారు.. గ్రామ సర్పంచ్ ని,మహిళ వార్డు సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు..కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు.. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాట్లాడుతూ మహిళలే సమాజ అభివృద్ధిలో కీలకం అన్నారు...మొట్టమొదటి సారిగా గ్రామ పంచాయితీ ఆవరణలో మహిళా దినోత్సవం కార్యక్రమం జరుపుకోవడం ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలక్రిష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రత్తిపెల్లి యాదయ్య, వార్డు సభ్యులు పందుల యాదగిరి గౌడ్, పట్నం బాలకృష్ణ గౌడ్, చింతల శైలజ సత్యనారాయణ, మహమ్మద్ హాలీమా యూసఫ్ ఖాన్, సింగపంగా ప్రశాంతి రమేష్, నీళ్ల అనిత శంకర్, చిలువేరు అంజయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పల నాగరాజు, రాచకొండ రమేష్, రహీం, బద్దుల మురళి యాదవ్, మారగోని శంకర్, ఈసం శివకుమార్, ఎండి హర్షద్ తదితరులు పాల్గొన్నారు.


క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595



## 141 బెటాలియన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం.

**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 09:** నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల కోసం తెలంగాణలోని భద్రాచలంలో మోహరించబడిన సిఆర్పిఎఫ్ యొక్క 141 బెటాలియన్, 87వ సీఆర్పీఎఫ్ వేడుకల్లో భాగంగా సోమవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. 141 బిలియన్ల సిఆర్‌పిఎఫ్ అధికారులు మరియు సిబ్బంది ఈ శిబిరంలో చురుకుగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. సమాజానికి సేవ మరియు నిబద్ధతకు చిహ్నంగా ఈ శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా, అధికారులు మరియు జవాన్లు భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు మరియు వైద్య సిబ్బందితో పాటు రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమం భద్రాచలం సిఆర్‌పిఎఫ్ సిబ్బంది పాటించిన దేశభక్తి, సామాజిక బాధ్యత మరియు మానవతా సేవ యొక్క స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది.

## ఘనంగా మహిళా దినోత్సవం




**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామపంచాయతీ సర్పంచ్ ,ఉప సర్పంచ్ మరియు పాలకవర్గ ఆధ్వర్యంలో నాతి నీరజా కిరణ్ ఆర్థిక సహాయంతో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మహిళా సర్పంచులను, ఎంపీటీసీలను మరియు ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లని అదేవిధంగా గ్రామస్థాయి అధికారులు అంగన్వాడీ సభ్యులు మరియు ఆశా వర్కర్లు, వి బి కె, ఫీల్డ్ అసిస్టెంట్ ,వెటర్నరీ మహిళా సిబ్బంది మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది అందరిని సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి ఉపసర్పంచ్ అంతటి స్వప్న తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర శిక్ష ఉద్యోగ ఉపాధ్యాయులకు బేసిక్ పే ఇవ్వాలి



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ పెడరేషన్ మునుగోడు మండల శాఖ ఆధ్వర్యములో కేజీబీవీ యు ఆర్ ఎస్ మరియు సమగ్ర శిక్ష ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని మూడు దశలలో పోరాట కార్యక్రమం నిర్వహించడంలో బాగంగా రెండవ దశ పాఠశాలలో నిరసన తెలిపారు..నల్లగొండలో ఈనెల 16 న నిర్వహించే కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా కార్యదర్శులు గేర నరసింహ ,నలపరాజు వెంకన్న లు పిలుపునిచ్చారు..

## ఆలేరు ఐటిఐలో 99రోజుల ప్రభుత్వ కార్యాచరణలో భాగంగా షార్ట్ టర్మ్ కోర్సుల ప్రవేశాలకు ప్రారంభం

ప్రారంభించిన రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి భాస్కర్,మున్సిపల్ చైర్పర్సన్ బీజన బాలమణి భాస్కర్

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) మార్చి 09:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ఉపాధి మరియు శిక్షణ శాఖ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ మరియు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా షార్ట్ టర్మ్ కోర్సుల ప్రవేశాలను ప్రారంభించిన రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి భాస్కర్,ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనగామ ఉపేందర్ రెడ్డి,కాలేజీ ప్రిన్సిపల్ హరికృష్ణ, ప్రైవేట్ కాలేజీల యాజమాన్యం మరియు విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# బ్రహ్మ కుమారిస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు






**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 09 :** భద్రాచలం ఐటీడీఏ రోడ్‌లో గల బ్రహ్మ కుమారీస్ మెడిటేషన్ సెంటర్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. మహిళల ఆత్మవిశ్వాసం, ధైర్యం, సేవాభావాన్ని స్మరించుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమానికి న్యాయమూర్తి శివ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ తల్లి అనేది పిల్లలను తీర్చిదిద్దే మొదటి గురువు అని అన్నారు. ప్రతి తల్లి తన పిల్లలను మంచి విలువలతో పెంచుతూ తమ పిల్లలు ఏ రంగంలో ఎదగాలనుకున్నా "నువ్వు ఆడపిల్లవు కాబట్టి చేయలేవు" అని ఎప్పుడూ నిరుత్సాహపరచకూడదని, అమ్మాయిలను ప్రోత్సహించి ముందుకు తీసుకువెళ్లాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆధ్యాత్మిక పాటలు, కవితలు, నృత్యాలు నిర్వహించబడగా, 108 మహిళలతో 108 జ్యోతుల మహోత్సవం విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా సమాజంలో వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న పలువురు మహిళలను సన్మానించారు.ఈ వేడుకల్లో బి.కె. భావన చక్కని ఆధ్యాత్మిక పాటతో అందరిని అలరించారు. అతిథులుగా విచ్చేసిన పలువురు వర్గాలకు చెందిన మహిళలు కూడా మహిళా సాధికారత, ఆత్మవిశ్వాసం, విద్య మరియు ఆధ్యాత్మికత ప్రాముఖ్యతపై చక్కని సందేశాలను అందించారు.బ్రహ్మ కుమారీస్ ధ్యాన కేంద్ర నిర్వాహకులు బి.కె. కృష్ణవేణి మాట్లాడుతూ జననం--మరణం మధ్యలో ఉన్న మన ఈ అమూల్యమైన జీవితానికి సార్థకత ఏమిటి, ఈ జీవితానికి పరమార్థం ఏమిటి అన్న విషయాలను ఆధ్యాత్మికంగా వివరించారు. మనిషి ఈ జీవితాన్ని అర్థవంతంగా గడపాలని, మనం ఈ లోకం నుంచి వెళ్లే రోజు మనము నవ్వుతూ వెళ్లాలి -- మన కోసం అందరూ కన్నీరు పెట్టుకోవాలి నే విధంగా ప్రేమ, సేవ, సద్గుణాలతో నిండిన జీవితాన్ని గడపాలని సూచించారు.అలాగే మన జీవితానికి నిజమైన సంపద దైవీ గుణాల సమాహారం అని, ప్రేమ, శాంతి, సహనం, కరుణ వంటి సద్గుణాలను జమ చేసుకుంటూ ముందుకు సాగాలని తెలిపారు. జీవితంలో వచ్చే ప్రతి పరీక్షను ధైర్యంగా ఎదుర్కోవాలంటే పరమాత్మ జ్ఞాపకం మనకు శక్తినిస్తుందని చెప్పారు. రాజయోగ సాధన ద్వారా మనస్సుకు శాంతి, జీవితానికి దిశ లభిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు శాంతిని ఆనందాన్ని అనుభవించేసామని హర్షం వ్యక్తం చేశారు

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి. జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం మార్చి 09: జిల్లాలోని వసతి గృహ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించడంతో పాటు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు సమగ్రంగా కల్పించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన ములకలపల్లి మండలంలో పర్యటించి ములకలపల్లి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, మూకమామిడి లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని అన్ని తరగతి గదులను సందర్శించి విద్యార్థుల హాజరు, బోధన పరిస్థితులను పరిశీలించారు. అలాగే వంటశాల, భోజనశాల, మరుగుదొడ్లు, ఆహారపదార్థాల నాణ్యత,పాఠశాల ఆవరణలోని పరిశు భ్రత తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతపై ప్రత్యేకంగా ఆరా తీశారు. అనంతరం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. ఇంటర్ పరీక్షలు పూర్తైన తర్వాత ఏ కోర్సులు చదవాలని భావిస్తున్నారు, భవిష్యత్తులో ఏ లక్ష్యాలు పెట్టుకున్నారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకొని ఉన్నత విద్యలో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కేజీవీబీ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రీ--ఫైనల్ పరీక్షలను కూడా కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాస్తున్న తీరు గమనించి, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాబోయే పరీక్షలకు సమగ్రంగా సిద్ధం కావాలని సూచిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్లో స్నాక్స్ అందించాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాల గురించి కూడా విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉపయోగిస్తున్న పుస్తకాలను పరిశీలించి వారి రాత సామర్థ్యాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన ఆర్.ఓ నీటి శుద్ధి కేంద్రాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. తాగునీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యార్థులకు శుద్ధమైన తాగునీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించాలని, వంట చేసే సమయంలో పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అలాగే పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవడం ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులందరి బాధ్యత అని అన్నారు.వసతి గృహ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు సమర్థంగా అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# దేవరకొండ పురపాలికలో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు ప్రారంభం....

**దేవరకొండ పట్టణంలోని పెండింగ్ లో వున్న అన్ని పనులను త్వరగా పూర్తి చేయుటకు కృషి చేస్తా...**

**పురపాలక చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు....**

**దేవరకొండ టౌన్ మార్చి 09 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి...** సోమవారం రోజు ఉదయం మునిసిపల్ చైర్మన్ శ్రీమతి పున్న శైలజ అధ్యక్షతన డిండి చౌరస్తా ( మీనాక్షి హోటల్ ) నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించబడం జరిగింది. ఇట్టి కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ హాజరై జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. పట్టణంలోని మీనాక్షి హోటల్ డిండి చౌరస్తా నుండి మునిసిపల్ కార్యాలయం నందు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం మునిసిపల్ కార్యాలయం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఏర్పాటు చేసి మునిసిపల్ కౌన్సిల్లర్లకు, కార్యాలయ సిబ్బంది మరియు కార్మికులకు మునిసిపల్ చైర్మన్ శ్రీమతి పున్న శైలజ అధ్యక్షతన సన్మానించడం జరిగింది. అనంతరం మునిసిపల్ మొదటి సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశం నకు దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ పాల్గొని రాబోయే వేసవి లో పట్టణంలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా మునిసిపల్ చైర్మన్ పున్న శైలజ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న రోడ్లను త్వరలోనే పూర్తి చేయిస్తామని, ఎమ్మెల్యే సహకారం తో ప్రభుత్వం నుండి అధిక నిధులు తీసుకువచ్చి రాజకీయాలకు అతీతంగా పట్టణంలోని అన్ని వార్డులలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ఇట్టి సమావేశం నందు వైస్ చైర్మన్ జువేరియా తబస్సుమ్, మునిసిపల్ కమీషనర్ పూర్ణచందర్, కౌన్సిలర్లు, అన్ని విభాగాల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు..





# యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..



**మియాపూర్ క్రైమ్ మిర్రర్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం2026 సందర్భంగా మియాపూర్ డివిజన్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపకుడు, చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలకు మియాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలకు చెందిన నివాసితులు ఉత్సాహంగా హాజరయ్యారు. ముఖ్యంగా జేపీ నగర్, ప్రగతి ఎన్‌క్లేవ్, టీఎన్ నగర్, చిరంజీవి నగర్, ఆర్‌బీఆర్ కాలనీ, ఎస్ఆర్ ఎస్టేట్స్, సాయిరామ్ నగర్, శ్రీరంగపురం కాలనీ, అరవిందో కాలనీ, స్టాలిన్ నగర్, మయూరి నగర్, బీకే ఎన్‌క్లేవ్ మరియు నాగార్జున ఎన్‌క్లేవ్ ప్రాంతాల మహిళలు విశేషంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగీతం, రాజకీయాలు, ఆశా సేవలు, సామాజిక సేవ, బాలగోకులం కార్యక్రమాలు, న్యాయ వృత్తి, ఫిట్‌నెస్ కోచింగ్, సోషల్ మీడియా, ఐటీ రంగం మరియు సమాజ సేవ వంటి విభిన్న రంగాల్లో ప్రతిభ కనబరిచిన సుమారు 60 మంది మహిళా ప్రతిభావంతులను శాలువాలతో సత్కరించి "మహిళా ప్రతిభా పురస్కారాలు" అందజేసి ఘనంగా సన్మానించారు అనంతరం కేక్ కటింగ్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన యలమంచి ఉదయ్ కిరణ్ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. తమ ప్రతిభతో సమాజానికి సేవలందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న మహిళలను అభినందిస్తూ, వారు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షించారు. మహిళల అభ్యున్నతికి తాను ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలకి కాలనీ వాసులు అభినందించారు, ఈ సందర్భంగా అసోసియేషన్ మహిళలు మాట్లాడుతూ, మియాపూర్ ప్రాంతంలో మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న యలమంచి ఉదయ్ కిరణ్ నిజమైన ప్రజా సేవకుడని ప్రశంసించారు. మహిళలకు గౌరవం, ప్రోత్సాహం కల్పిస్తూ ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న ఆయన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు , నివాసితులు ఎండి బాషా, భాస్కర్ రెడ్డి, లోకేష్, కేశవ్, ప్రసాద్, రమేష్, శంకర్, రాణి, కవిత, శశి తదితరులు పాల్గొన్నారు. అలాగే శ్రీమతి యలమంచి నవ్యశ్రీ గారు మరియు టీమ్ సభ్యులు శరత్, రాధాకృష్ణ, రమేష్, వంశీ, ప్రవీణ్, రాజేష్ చౌదరి, నాగసాయి, సాయి నిఖిల్, రాజేష్, సతీష్, వినోద్, నాని, వినయ్, శివ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం మహిళా సాధికారత, ఐక్యత మరియు సమాజంలో మహిళల పాత్రను మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో విజయవంతంగా ముగిసింది.



## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా పారిశుద్ధ కార్మికురాలికి సన్మానం...

**దేవరకొండ టౌన్ మార్చి 09 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి....:** దేవరకొండ ప్రభుత్వ పెన్షనర్స్ సేవాసదనంలో సోమవారం రోజు జరిగిన సమావేశంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా స్థానిక మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికురాలు యాదమ్మను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం దేవరకొండ ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళి,కోశాధికారి పంగునూరు లింగయ్య, సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి వారిని శాలువ కప్పి సత్కరించి, మెమంటో అందజేసినారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. నిజంగా సేవ అంటే పారిశుద్ధ కార్మికులదే అని ఎంత చెప్పినా తక్కువే మనకు పనికిరాని, అసహ్యం ఐన, చెత్త, చేదారం, దుమ్ము, దూళి, జంతువుల మల ముత్రాలు పరిశుభ్రం చేసి మనకోసం అహర్నిశలు పనిచేయుచున్న పారిశుద్ధ కార్మికులకు జోహార్లు అన్నారు. యాదమ్మ మాట్లాడుతూ.. తమ పారిశుద్ధ జాతిని గుర్తించి సన్మానిచ్చినందులకు కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గం సభ్యులు జంపాల యాదగిరి, ముసిని వీరయ్య, సల్వాది పెద్దయ్య, చెన్నయ్య, అలంపల్లి శ్రీనివాసు, నందులాల్, ముసిని వీరయ్య తదితరులు పాలుగొన్నారు..

## ఎల్ఐసి మహిళా ఉద్యోగులకు సన్మానం



**చౌటుప్పల్, మార్చి 9, క్రైమ్ మిర్రర్ :** మండల కేంద్రంలోని భారతీయ జీవిత బీమా సంస్థ చౌటుప్పల్ శాఖ కార్యాలయంలో ఏబీఎం సత్యనారాయణ సమక్షంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎల్ఐసి మహిళా ఉద్యోగస్తులకు కార్యాలయంలో ఘనంగా శాలువాలతో సన్మానం చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏబీఎం సత్యనారాయణ మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు చినుకని మల్లేశం యాదవ్, మిర్యాల విజయ్ కుమార్, పర్నె శ్రీనివాస్ రెడ్డి,గుర్రం శ్రీనివాస్,గంజి నరహరి, కట్ట కృష్ణ, బి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు చేయూతనందించాలి

**ఏసీపీ పటోళ్ల మసూదన్ రెడ్డి ..మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్**



**చౌటుప్పల్,మార్చి 9, క్రైమ్ మిర్రర్ :** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ చేయూత అందించాలని చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ లు అన్నారు. సోమవారం చౌటుప్పల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ఓరగంటి శ్రీనివాస్ గౌడ్ సమకూర్చిన పరీక్ష ప్యాడులు,పెన్నులు, పెన్సిల్లు వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ పి మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని లు మాట్లాడుతూ.. విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్య ఇస్తుందని పేర్కొన్నారు. చౌటుప్పల్ పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ప్రభుత్వానికి, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్యాభివృద్ధికి తన వంతు చేయూత అందిస్తున్న వరగంటి శ్రీనివాస్ గౌడ్ ను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మహిళల అభ్యున్నతికి తెదేపా కృషి

**టీడీపీ లో పలువురి చేరిక**

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎంపీపీ ఆళ్ల భాగ్యమ్మ చౌదరి**

**క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్ :** హుజూర్ నగర్ పట్టణంలో పలువురు తెలుగుదేశం లో చేరారు. సోమవారం కాసాని రేణుక గౌడ్ తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ ఎంపీపీ ఆళ్ల భాగ్యమ్మ చౌదరి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా , రాజకీయంగా , సామాజికంగా , నిలబడేలా చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆమె అన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండవ వెంకటేశ్వర్లు గౌడ్ , హుజూర్ నగర్ పట్టణ పార్టీ అధ్యక్షులు కొమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చల్లా వంశీ, తెలుగు యువత పట్టణ పార్టీ అధ్యక్షులు నందిగామ నగేష్ , నియోజకవర్గ బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు పిల్లుట్లలింగయ్య, చక్రాల వెంకటేశ్వర్లు , జాల వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో అన్ని రంగాల్లో మహిళలదీ కీలక పాత్ర

**ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు బేజాడి వినోద**



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 09:** సమాజంలో అన్ని రంగాల్లో మహిళలది కీలక పాత్ర మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు, వేధింపులు తదితర ఘటనలను వెంటనే నివారించాలి. అన్ని రంగాల్లో మహిళలకు సమాన రిజర్వేషన్ కల్పించాలి. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు బేజాడి వినోద మాట్లాడుతూ మానవ సమాజంలో మహిళలది ప్రారంభ దశ నుండి ఇప్పటివరకు మానవ పురోగతికి,సమాజ అభివృద్ధికి మహిళల త్యాగం చాలా గొప్పదని కానీ నేడు కంప్యూటర్ కాలంలో కూడా దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా మహిళలపై నిత్యం రకరకాల అఘాయిత్యాలు జరుగుతున్నాయని ప్రతి 30 సెకండ్లకు ఒక మహిళపై ఏదో ఒక అఘాయిత్యం జరగడం దారుణమని ఎన్ని చట్టాలు తెచ్చిన వాటి అమలులో పాలకులు సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోకపోవడం వలన ఇంకా ఇలాంటి ఘటనలు పునరావృతం కావడానికి కారణమవుతున్నాయనిపాలకులు,ప్రభుత్వాలు మహిళా సాధికారిక సాధిస్తామని, మహిళలను అన్ని రంగాల్లో పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తామని, మహిళలపై జరుగుతున్న రకరకాల నేరాలను అరికట్టేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటనలలో సోషల్ మీడియాలో ప్రగల్బాలు పలుకుతున్నారే తప్ప ఆచరణలో మహిళలకు భద్రత కల్పించడంలో మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రయత్నించడంలో పూర్తిగా విఫలమవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు సుంచు వినోద,ఇప్ప యాదమ్మ,బేజాడు లక్ష్మి,సుంచు విమలమ్మ, నాలపట్ల భాగ్య,వగ్గు లత,ఎండి సర్దార్ బి,బండారు రాణి, విద్యార్థులు తేజ,సహస్ర , ఉర్విజ,రశ్మిత,స్ఫూర్తి ,సాన్విక, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్స్ ని సన్మానించిన సోషల్ మీడియా బృందం

**ప్రజా సమస్యల పరిష్కారమే బీఆర్ఎస్ ధ్యేయం**

**నూతన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు**



**క్రైమ్ మిర్రర్,నేరేడుచర్ల :** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్స్ గా గెలుపొందిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్స్ కి పట్టణ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నరసింహారావు, హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి లంకెపల్లి నాగార్జున ఘనంగా శాలువాతో సన్మానించి , శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ మొదటి కౌన్సిల్ సమావేశంలో పాల్గొంటున్న శుభ సందర్భంగా,వార్డ్ సమస్యల పట్ల పూర్తి అవగాహనతో సమావేశం హాజరవుతున్నటువంటి కౌన్సిలర్లకి, మద్దతు పలికి సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రత్యేక గొంతును వినిపించాలి అని, రానున్న రోజుల్లో ప్రతి వార్డ్ లో ఉన్నటువంటి, సమస్యలను సమావేశ దృష్టికి తీసుకెళ్తూ వాటిని పూర్తి స్థాయిలో పనులు అమలు అయ్యేలా,ముఖ్యంగా వేసవి లో ఎదురైయ్యే నీటి సమస్యల కోసం, వీధి దీపాలు, అంతర్గత రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ. కరెంట్ కోతలు, పరిశుభ్రత పై ప్రత్యేక అంశాలను లేవనెత్తాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమ నాయకులు ఇంజమూరి రాజేష్,చిట్యాల శ్రీను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జిలకర్ర రామస్వామి, మాజీ సర్పంచ్, నన్నెపంగ వెంకట్ లక్ష్మి, మిడత పల్లి శ్రీను, ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు లావుడ్య శ్రీను నాయక్, ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగ శేఖర్,మండల సోషల్ మీడియా సభ్యులు కొత్త నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేముల వీరేశంనీ మర్యాద పూర్వకంగా కలిసిన వలిగొండ-రామన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 09:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ-రామన్నపేట మండలాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్, వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి సోమవారం రోజున నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంని మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిసినారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు దానయ్య గౌడ్,కర్నాటి లింగ స్వామి, చంద్రయ్య,దామోదర్ రెడ్డి, ముత్యాలు,తదితరులు పాల్గొన్నారు.

## పల్లెర్ల రైతు వేదికలో ఆత్మ పథకం శిక్షణ కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 09:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలోని రైతు వేదికలో సోమవారం రోజున ఆత్మ పథకం శిక్షణ కార్యక్రమంలో భాగంగా సమీకృత వ్యవసాయం మరియు సేంద్రీయ వ్యవసాయం పైన రైతులకు సిఎఫ్ఏ శాస్త్రవేత్త వి రవీందర్ రైతులకు శిక్షణ కార్యక్రమంలో అవగాహనతో పాటుగా శిక్షణను ఇచ్చారు. రైతులకు జీవామృతం తయారు విధానం మరియు దాని ఉపయోగాలు వివరించారు. ఘన జీవామృతం,పంచ గవ్య తయారీ వినియోగం గురించి వివరించారు. వచ్చే వేసవి కాలం నుండి పచ్చి రొట్ట సాగుచేసువాలి అని తెలిపారు. పశువుల పెడ తప్పనిసరిగా వాడాలి అని తెలిపారు. వీలైనంత వరకు రసాయన ఎరువులు తగ్గించడం రైతులు ఇప్పుడు వాడే గుళిక యూరియా బదులు నానో యూరియా వాడాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్,వ్యవసాయ విస్తరణాధికారులు వేణు,మనీషా మరియు పల్లెర్ల రైతులు పాల్గొనడం జరిగింది.



# బీర్ల ఫౌండేషన్ ఎన్ఎస్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా కిట్స్ అందచేత

## అందచేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి భాస్కర్



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 09:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని వై ఎస్ న్ గార్డెన్స్ లో బీర్ల ఫౌండేషన్ మరియు ఎన్ఎస్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రంజాన్ తోఫా కిట్స్ ని అందజేసిన ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి భాస్కర్,బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఐలయ్య,ఎన్ ఎస్ ఐ ఫౌండేషన్ చైర్మన్ నవాబ్ ఇబ్రహీం షేక్.ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్,వైస్ చైర్మన్ ఆంజనేయులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనగామ ఉపేందర్ రెడ్డి మరియు అన్ని వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండ్రు శోభారాణి భాస్కర్ మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైంది.ఈ మాసంలో ఉపవాసాలు ప్రార్థనలు చేసి అల్లా కృప కోసం ప్రార్థించే పవిత్ర సమయం.ఆలేరు ప్రాంతానికి సహాయం చేయాలని ముందుకు వచ్చిన నవాబు ఇబ్రహీం షేక్ ధన్యవాదాలు తెలిపిన ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మరియు రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి భాస్కర్.ఇలాగే మరిన్ని కార్యక్రమాలు మా ఆలేరు నియోజకవర్గంలో నిర్వహించాలని కోరడం జరిగింది.మీరు చేసుకున్నటువంటి రంజాన్ మాసం ఉపవాసాల ప్రార్థనలు మరియు దీక్షలో భాగంగా మాపై కూడా అల్లా దీవెనలు ఉండాలని కోరుకుంటున్నా ను.రంజాన్ సందర్భంగా తోఫా పంపిణీ కూడా అందులో భాగం.ముస్లిం కుటుంబాలు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఉద్దేశంతో ఎన్ఎస్ఐ ఫౌండేషన్ సౌజన్యతో ఈ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించాం.ఆలేరు నియోజకవర్గ ముస్లిం సోదరులకు,సోదరీమణులందరికీ ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలు అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి సౌభ్రాంతృత్వంతో జీవించడం ఎంతో గర్వకారణం. ముస్లిం సోదరులకు సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్నారు.ఆలేరు నియోజకవర్గంలోని ప్రతి వర్గం ప్రజలు అభివృద్ధి కోసం ఎప్పుడు మీతోనే ఉంటాను రంజాన్ పండుగ మన అందరిలో ప్రేమా శాంతి సేవాభావం పెంచాలని కోరుకుంటున్నాను.



## జర్నలిస్టుల ఇండ్ల సమస్యలు పరిష్కరించాలి

### కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన తెలంగాణా జర్నలిస్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా

క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం)మార్చి 09: యాదాద్రి భువనగిరి జిల్లాలోని జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని కలిసి వినతిపత్రం అందజేసిన తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా.ఈ సందర్భంగా వారు కలెక్టర్ కు జిల్లాలోని పలు సమస్యపైన మరియు ఇండ్ల స్థలాల సమస్యలను ఇందిరమ్మ ఇండ్ల పథకంలో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.వారితోపాటు టీజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా ఉపాధ్యక్షులు గట్టి కొప్పుల శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు బాలుర ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 09:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరిగింది. ప్రధానోపాధ్యాయురాలుగా జయశ్రీ,విద్యా శాఖ మంత్రిగా ఆకృతి,పంచాయతీ శాఖా మంత్రిగా వినోదిని, ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యేగా భరత్,ఎంపీగా శ్రీరాం,విద్యా కమిషనర్గా శ్రీవాణి,కలెక్టర్గా నందిని,అడిషనల్ కలెక్టర్గా సమ్రీన్,జెడ్పీ చైర్మన్గా గాయత్రి,ఆర్జేడీగా మనోజ్,డీఈఓ గా అమృత, పలువురు విద్యార్థులు వివిధ అధికార పాత్రలను పోషించారు. ఉపాధ్యాయులుగా చరణ్, లాస్య,హరిప్రియ,వెంకటేష్, నవ్య,వరుణ్,రేచల్,ఉమేష్, సంజయ్, అర్చన,మేఘన,భవాని,హారిక, శ్రీశాంత్, కిరణ్ కుమార్,కన్నా, దీపిక,అక్షర,తదితరులు పాల్గొన్నారు. అధికారులుగా, ఉపాధ్యాయులుగా పాత్రలు పోషించిన విద్యార్థులను అభినందిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి మంజుల బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వాడకంపై అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై సంతోష్

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** నేటి ఆధునిక సమాజంలో పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపిస్తున్న సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వాడకం పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని నేలకొండపల్లి ఎస్సై పి సంతోష్ అన్నారు. సోమవారం మండలంలోని ఆరెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నివారణ అనే అంశంపై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో రోజురోజుకు పెరుగుతున్న మాదక ద్రవ్యాల వాడకం విద్యార్థుల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయన్నారు. తద్వారా విద్యార్థులు చదువులో రాణించలేకపోవడంతో పాటు మత్తు పదార్థాలకు బానిసై అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ విలువైన జీవితాలను విచ్ఛిన్నం చేసుకుంటున్నారన్నారు. ప్రతి విద్యార్థి నిత్యం సమాజ పరిణామాలు, మార్పులను గమనిస్తూ మంచి చెడుల తారతమ్యాలను గుర్తించి అందుకు అనుగుణంగా తాము ఎంచుకున్న రంగంలో రాణించేందుకు అత్యంత క్రమశిక్షణాయుతంగా విద్యను అభ్యసించడంతో తల్లిదండ్రులకు పాఠశాలకు కన్న ఊరికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో విద్యార్థులలో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి చలపతిరావు ఆరెగూడెం పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# బీసీలకు రక్షణ చట్టం తేవాలి

## బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు డిమాండ్

**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల** ఇటీవల కాలంలో బీసీ కులస్తులపై దాడులు పెరుగుతున్నందున వారికి బీసీ రక్షణ చట్టం తేవాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు.సోమవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో తహసిల్దార్ కార్యాలయం బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ దశాబ్దాల కాలంగా బీసీ ఉద్యమాలు నిర్వహిస్తూ దేశంలో బీసీల కు న్యాయం జరగాలంటే కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కేంద్రం 2 లక్షల కోట్ల నిధుల తో సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు 50 వేల కోట్లు




కేటాయించాలని రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని విదేశాలలో చదువుకుంటున్న బిసి విద్యార్థిని విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్షిప్ల నిధులను తక్షణమే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఏప్రిల్ నెల నుంచి జరగనున్న జనగణన లో కుల గణన చేపట్టాలని లేకపోతే బీసీలు మరో దశాబ్ద కాలం వెనుకబాటు తనానికి గురవుతారని కుల గణన చేపట్టాలని బిజెపి ప్రభుత్వం ప్రతిపక్ష స్థానంలో ఉన్నప్పుడు పార్లమెంట్లో అనేక సందర్భాల్లో నాటి ప్రభుత్వాన్ని కోరారని తీరా బిజెపి అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు దాటుతున్నప్పటికీ కుల గణన పై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమైన ఆయన అన్నారుధర్నా కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలక రాజు శ్రీను, సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, ఏఐవైఎఫ్ నాయకులు పరికె భరత్, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ,బండి శ్రీనివాస్, ఎస్కే జానీ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మిలియన్ మార్చ్ కు అధిక సంఖ్యలో తరలిరావాలి

### ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు.



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:** నేలకొండపల్లి తెలంగాణ అమరువీరులను స్మరించుకునేందుకు మంగళవారం హైద్రాబాద్ లో తలపెట్టిన చలో గన్పార్క్ ను విజయవంతం చేయాలని ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం గ్రేట్ మిలియన్ మార్చ్ డే పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... మిలియన్ మార్స్ లో గ్రామా గ్రామానా పెద్ద సంఖ్యలో తరలిరావాలని సూచించారు. గ్రేట్ మిలియన్ మార్చ్ డే విజయవంతం చేసి తెలంగాణ అమరవీరుల ను స్మరించకుందామని పేర్కొన్నారు. తెలంగాలు హక్కుల దినంగా పాటించేందుకు ప్రతీ ఉద్యమకారులు అమరువీరుల స్థూపం వద్ద కు తరలిరావాలని కోరారు. ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం క్షేత్ర స్థాయిలో ఉద్యమాలకు తెలంగాణ హక్కుల దినంగా పాటించేందుకు ప్రతీ ఉద్యమకారులు అమరువీరుల స్థూపం వద్ద కు తరలిరావాలని కోరారు. ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం క్షేత్ర స్థాయిలో ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల జేఏసీ నాయకులు తీగ రాములు, మందడి వెంకటేశ్వరరావు, జీ.అంజి. ఎస్. యాకయ్య, కె.కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో విజయవంతంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

### మూడవ రోజు టాయిలెట్లు, పరిసరాలు శుభ్రం

### కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పది రోజుల స్పెషల్ డ్రైవ్ కార్యాచరణ ప్రణాళికను స్థానిక డిగ్రీ కళాశాలలో విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి తెలిపారు. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మూడవ రోజు కళాశాలలో ఉన్న మూత్రశాలలు, మరుగుదొడ్లు శుభ్రం చేసి మంచినీటి నల్లాల వద్ద అపరిశుభ్రంగా ఉన్న కాగితాలు చెత్తను తొలగించామని చెప్పారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను మరింత విజయవంతంగా కొనసాగించేందుకు అధ్యాపకులు, విద్యార్థులు కృషి చేయాలని, కళాశాల ప్రాంగణంలోని టాయిలెట్స్, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యతగా గుర్తించాలన్నారు.



# సంస్థాన్ లో స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం

### గ్రామంలో మురికి కాలువలు, చెత్తాచెదారం శుభ్రం చేయిస్తున్న

### సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

సంస్థాన్ నారాయణపురం, మార్చి09(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం గ్రామంలో వాడవాడలలో చెత్తాచెదారం, మురికి కాలువలు, రోడ్డుకు ఇరువైపులా చెట్ల కొమ్మలు అనేకముగా ఉన్నాయి. గ్రామం శుభ్రం కోసం స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం ఏర్పాటుచేసి ప్రైవేట్ సిబ్బందితో ప్రతి వార్డులో శుభ్రం చేపిస్తున్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి వార్డులో ఇలాంటి చెత్తాచెదారం, మురికి కాలువలు, రోడ్డుకు ఇరువైపులా చెట్ల కమ్మలు అనేక సమస్యలు ఉన్నందున ప్రైవేట్ సిబ్బందులు పెట్టి శుభ్రం చేపిస్తున్న ఈ ప్రోగ్రాం ఇంకా వారం రోజులపాటు కొనసాగుతుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగల బాలకృష్ణ, వార్డు సభ్యులు సూరపల్లి వెంకటేష్, చిలువేరు రమాదేవి శంకర్, పట్నం బాలకృష్ణ నీళ్ల అనిత శంకర్, సభావత్ రఘు, సింగపంగా ప్రశాంతి రమేష్, రాచకొండ రమేష్, ఎర్రోళ్ల లింగస్వామి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ఒక్క టీకాతో మహిళల గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నివారణ

## హెచ్ పివి టీకా మహిళల ముఖద్వారా క్యాన్సర్ రక్షణ కవచం

## జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రాజశేఖర గౌడ్



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ప్రస్తుత ఆధునిక సమాజంలో మహిళలను తీవ్రంగా వేధిస్తున్న గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ ను ఒక్క టీకా మందుతో నివారించవచ్చని జిల్లా ఆస్పత్రి డాక్టర్ రాజశేఖర్ గౌడ్ అన్నారు. ఇటీవల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకముగా చేపట్టిన మహిళలలోని గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నివారణ హెచ్ పివి టీకాను సోమవారం నేలకొండపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంలో గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల్లో రోజురోజుకు పెరుగుతున్న గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ వ్యాధితో మహిళలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న హెచ్ పివి టీకా ద్వారా మహిళల ఆరోగ్య పరిరక్షణకు భరోసా ఇస్తూ రక్షణ కవచంలా నిలుస్తుందన్నారు. 2011 జనవరి నుండి 2012 ఫిబ్రవరి మధ్యలో జన్మించిన ఆడపిల్లలకు ఈ వ్యాక్సినేషన్ అందించడం జరుగుతుందన్నారు. నిర్దిష్టమైన ప్రణాళికతో వాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తల ద్వారా పాఠశాలలలో చదివిన నమోదైన రికార్డుల ద్వారా విద్యార్థుల యొక్క వివరాలను సేకరించి ఆన్లైన్లో నమోదు చేయడం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రణాళిక బద్ధంగా సామాజిక ఆరోగ్య కేంద్రం నందు టీకాలను ఇవ్వటం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుని క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల నియోజకవర్గ స్థాయి ప్రత్యేక అధికారి రమేష్, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్, సామాజిక ఆరోగ్య కేంద్రం మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ మంగళ, మండల వైద్యాధికారులు డాక్టర్ సన, డాక్టర్ రాజేష్, ఎంపీడీవో శ్రీ ఎర్రయ్య, తహసిల్దార్ వి వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖ అధికారి బి చలపతిరావు, ఉప సర్పంచ్ మద్దినేని మహేశ్, చంద్రశేఖర్, ఫార్మసిస్ట్ జోష్ణ, నర్సింగ్ అధికారులు, స్థానిక వైద్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆస్బెస్టాస్ కాలనీలో అక్రమ భవన నిర్మాణం మీదనుండి లిఫ్ట్ గుంతలో పడి ఓ మహిళ మృతి

### శోకసముద్రంలో మునిగిపోయిన మహాలక్ష్మి కుటుంబ సభ్యులు

### అక్రమ నిర్మాణాల వల్లే ఈ ఘటన చోటు చేసుకుంది అని అంటున్న స్థానికులు

### అక్రమ నిర్మాణాలను నియంత్రించడంలో టౌన్ ప్లానింగ్ అధికారులు విఫలం

**కూకట్ పల్లి, మార్చి 09 (క్రైమ్ మిర్రర్) :** అక్రమ భవన నిర్మాణం లో ఓ మహిళ పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు భవనం పై నుంచి కిందపడి మృతి చెందిన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీకాకుళం జిల్లా, నందిగామ మండలం తామరపల్లి గ్రామానికి చెందిన మహాలక్ష్మి (53) బ్రతుకుతెరువు కోసం కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఏబీవీ పురం లో నివాసముంటు భవన నిర్మాణ కార్మికురాలుగా పనిచేస్తుంది. గత కొద్ది రోజులుగా అక్రమ భవన నిర్మాణంలో పనిచేస్తూ ఉండేది. కాగా సోమవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో భవనం మీద నుండి లిఫ్ట్ గుంతలో పడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. అక్రమ భవన నిర్మాణాలను నియంత్రించడంలో టౌన్ ప్లానింగ్ అధికారులు విఫలం అక్రమ భవన నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు నియంత్రిస్తే ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండవని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి సెట్ బ్యాక్ లు, సేఫ్టీ మెజర్మెంట్స్, జిహెచ్ఎంసి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఆస్బెస్టాస్ కాలనీలో ప్లాట్ నంబర్1099, దాదాపు120 గజాల విస్తీర్ణంలో లిఫ్ట్ సైతం నిర్మిస్తున్నారంటే అది అధికారుల అండదండలతోటేనని స్థానికులు వాపోతున్నారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడే అధికారులు సైతం హడావుడి చేస్తూ అనంతరం మీన వేషాలు వేస్తారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే అధికారులు అక్రమ నిర్మాణ భవనాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



## ఉత్తమ మహిళావ్యాపారవేత్తగా కూరపాటి మంజుల ఎంపిక

**తెలంగాణ భాష సంస్కృతిక శాఖ మరియు మాక్షా గ్లోబల్ ఫౌండేషన్ చే 'గోల్డెన్ నంది' అవార్డు బహుకరణ**




**ఖమ్మం(ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భాష సంస్కృతిక శాఖ మరియు మాక్షా గ్లోబల్ ఫౌండేషన్ ఎంజిఎఫ్ టివి చే ఖమ్మం నగరానికి చెందిన వ్యాపార వేత్త కూరపాటి మంజుల గోల్డన్ నంది అవార్డుకు ఎంపికయ్యారు. ఈమేరకు ఆదివారం హైద్రాబాద్ లో తెలుగు యూనివర్శిటి లోని సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఈ అవార్డును ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు ఎమెల్సీ నటుడు అద్దంకి దయాకర్ చేతుల మీదుగా అందజేశారు. గోల్డన్ నందితో కూడిన జ్ఞాపిక ప్రశంస పత్రాన్ని అందజేశారు. కొన్ని దశబ్దాలుగా పెట్రో వ్యాపార రంగంలో రాణించడంతోపాటు స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఖమ్మం నగరంలో మహిళా ఎంట్రప్రెజర్ గా గత రెండు దశబ్దాలుగా ఆమె పెట్రోల్ బంక్ ను నడిపిస్తున్నాను. పురుషులు నిర్వహించే వ్యాపారంలో ఖమ్మం జిల్లాలో తొలిసారిగా ఐవోసి డీలర్ షిప్ తీసుకొని ఖమ్మం నగరంలో బోనకల్ రోడ్డులో విజయవంతంగా పెట్రోల్ బంక్ ను నడిపిస్తున్నారు.ఆమె భర్త (డా.కూరపాటి వెంకటేశ్వర్లు) డాక్టర్ కావడంతో ఆయన ఆసుపత్రికే పరిమితం కావడంతో ఆమె మేనేజర్ లేకుండానే వ్యాపార లావాదావేవిలను స్వయంగా అని తానే నిర్వర్తిస్తూ మరో 15 మందికి ఉపాధి కల్పిస్తున్నారు.ప్రస్తుతం ఖమ్మం జిల్లా పెట్రోల్ డీలర్స్ అసోసియేషన్ కు ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు.2001 మున్సిపల్ ఎన్నికల్లో ఖమ్మం మున్సిపల్ చైర్మన్ గా అప్పటి టిడిపి పార్టీ తరుపున పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో అపజయం పొందారు.ఆ తరువాతనే ఆమె వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి విజయవంతంగా రాణిస్తున్నారు.కోవిడ్



సమయంలో ఎంతో మంది బాదితులకు నిత్యవసర సరుకులను అందజేసి సహాయ పడ్డారు. ప్రతి ఏటా తమ పెట్రోల్ బంక్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తు వస్తున్నారు. పెట్రోల్ డీలర్స్ అసోసియేషన్ తరుపున కూడా అనేక స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు .ఖమ్మం నగరంలో మున్నేరు వరదల సమయంలో వరద బాదితులకు బ్లాంకెట్లను పెద్ద ఎత్తున్న పంపిణి చేశారు. వృద్దాశ్రమంలో అనాదలకు అవసరం అయ్యే దుప్పట్లను టవళ్ళను ప్లేట్లను కూడా పంపిణి చేశారు.ఐఎంఏ ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ ఇతర స్వచ్ఛంధ సంస్దలు నిర్వహించే అనేక కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయ్యారు.మహిళలకు సంబంధించి జాగ్రతం చేసే పలు కార్యక్రమాల్లో పాలు పంచుకున్నాను పెట్రోల్ ను పొదుపుగా వాడకం పై అవగాహన కార్య క్రమాలను కూడా నిర్వహించారు.తనను ఈ అవార్డుకు ఎంపిక చేసిన జ్యూరీకి తెలంగాణ భాష సంస్కృతిక శాఖ మరియు మాక్షా గ్లోబల్ ఫౌండేషన్ ఎం జి ఎఫ్ టి వి యజమాన్యాన్నికి కూరపాటి మంజుల ప్రత్యేక క్రతజ్ఞతలు తెలిపారు.



## సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకం

### మున్సిపల్ కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** సమాజ పురోగతిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని కల్వకుర్తి మున్సిపాలిటీ 22వ వార్డు కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సోమవారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు అంగన్వాడీ కేంద్రం టీచర్ ఫాతిమా, ఏఎన్ఎం వరలక్ష్మి లను స్థానిక వార్డు కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్ శాలువాలతో సన్మానించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు కుటుంబ వ్యవస్థకు మాత్రమే కాకుండా సమాజ పురోగతికి కూడా ప్రధాన ఆధారస్తంభాలని అన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడితేనే కుటుంబం బలపడటమే కాకుండా సమాజం మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. మహిళల సంక్షేమం, సాధికారత కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వాటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మక్బూల్,బృంగి ప్రవీణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం



**తుర్కయంజాల్, మార్చి 9:** తుర్కయంజాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. జీహెచ్ఎంసీ తొర్రూర్ డివిజన్ పరిధిలో కమ్మగూడ శివాజీ నగర్ కాలనీలో సోమవారం రూ.3.15కోట్లతో చేపట్టిన సీసీ రోడ్లు, బీటీ రోడ్డు పనులకు మల్ రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో చాలా పనులు పెండింగ్లో పడ్డాయని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అనేక పనులు చేపట్టామన్నారు. ముఖ్యంగా నూతన కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ మాజీ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, కాకుమాను సునీల్, సామ భీంరెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, కొంతం వెంకట్ రెడ్డి (జానీ), వెంకటరావు, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదు

### 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత

### ఇఎల్వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్

**చౌటుప్పల్,మార్చి 09, మిర్రర్,:** నిరుపేద విద్యార్థులు ఆర్థిక భారంతో చదువుకు దూరం కాకూడదనీ ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ అన్నారు.సర్వేలు గ్రామానికి చెందిన కట్టెల మల్లేష్ కుమార్తె కట్టెల నాగలక్ష్మి ప్రస్తుతం మహబూబ్ నగర్ జిల్లాలోని ఎస్.వి.ఎస్ మెడికల్ కళాశాలలో డెంటల్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆమె ఫీజు చెల్లించలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఇ ఎల్ వి భాస్కర్ తక్షణమే స్పందించారు. విద్యార్థిని నాగలక్ష్మి చదువుకు ఆటంకం కలగకూడదనే లక్ష్యంతో రూ. 20,000 నగదును ఫీజు నిమిత్తం ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో నిరుపేద ప్రజలకు సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు.



## బకాయిలపై మునిసిపాలిటీ కఠిన చర్యలు

### ఆస్తి పన్ను చెల్లించని వారికి రెడ్ నోటీసులు -- మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మార్చి 9:** మిర్యాలగూడ పట్టణంలోని ఎన్టీఆర్ షాపింగ్ కాంప్లెక్స్లో ఆస్తి పన్ను బకాయిలు చెల్లించని కొన్ని దుకాణాలను మునిసిపల్ అధికారులు సీజ్ చేశారు. ఈ విషయాన్ని మునిసిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ సోమవారం రాత్రి వెల్లడించారు.అధికారుల వివరాల ప్రకారం డోర్ నం. 20-154 కు సంబంధించిన షాప్పై 2012--13 నుండి 2025--26 వరకు రూ.2,89,760 బకాయి ఉండగా, డోర్ నం. 20-161 కు 2014--15 నుండి 2025--26 వరకు రూ.2,70,265 పన్ను బకాయి ఉంది. బకాయిలు చెల్లించకపోవడంతో ఆయా దుకాణాలను సీజ్ చేసినట్లు తెలిపారు.గత కొన్ని రోజులుగా ఎన్టీఆర్ షాపింగ్ కాంప్లెక్స్లో బకాయిలు ఉన్న మరికొన్ని దుకాణాలపై కూడా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ముందుముందు కూడా ఇంటి పన్ను లేదా ఆస్తి పన్ను చెల్లించని




వారిపై కఠిన చర్యలు తీసుకుని సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.ప్రజలు సకాలంలో ఆస్తి పన్నులు చెల్లిస్తే పట్టణంలో వీధిదీపాలు, రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులను మెరుగుపరచడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మిర్యాలగూడ పట్టణ ప్రజలంతా ఆస్తి పన్ను బకాయిలను వెంటనే చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ కోరారు.

క్రైమ్ మిర్రర్
తెలంగాణ జిల్లాలు
10 మంగళవారం 10-3-2026



## 'శ్రీ గణేష్‌నగర్ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక'

### 'నూతన అధ్యక్షుడిగా పి.శ్రీకాంత్‌రెడ్డి'

**తుర్కయంజాల్, మార్చి 09:** తుర్కయంజాల్ రాగన్నగూడలోని శ్రీగణేష్‌నగర్ కాలనీ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. గౌరవాధ్యక్షుడిగా పి.శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా నేనావత్ శంకర్ నాయక్, జనరల్ సెక్రటరీగా ఎం.శ్రీనివాసరెడ్డి, ట్రెజరర్‌గా పి.లచ్చిరాం నాయక్ ఏగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం నూతన కార్యవర్గం కృషి చేస్తుందన్నారు. మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా నూతన కమిటీ పనిచేస్తుందన్నారు.

## గాలి కుంటు వ్యాధి నివారణకు ఉచిత టీకాలు

### మార్చి 10 నుంచి ఏప్రిల్ 9 వరకు గ్రామాల్లో కార్యక్రమం

మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మార్చి 9: రాష్ట్ర ప్రభుత్వం తరపున పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలంలోని అన్ని గ్రామాల్లో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ కోసం ఉచిత టీకాల కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తుంగపాడు, ఆలగడప పశువైద్యాధికారులు డాక్టర్ చింత జ్ఞానేశ్వర్ ప్రసాద్, డాక్టర్ నాయిని దుర్గారమాదేవి సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమం మార్చి 10 నుంచి ఏప్రిల్ 9 వరకు నెల రోజుల పాటు కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల వారీగా పశువులకు టీకాలు వేయడంతో పాటు పశువుల వివరాలు, రైతుల వివరాలు నమోదు చేయడం, ఇయర్ ట్యాగింగ్ చేయడం, ఆధార్ వివరాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు. సేకరించిన వివరాలను భారత్ పశుధన్ యాప్‌లో ఆన్‌లైన్ ద్వారా నమోదు చేస్తామని చెప్పారు.ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు పశువులకు టీకాలు వేస్తామని పేర్కొన్నారు. పశుపోషకులు ఈ కార్యక్రమానికి సహకరించి తమ పశువులకు టీకాలు వేయించుకొని ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## నెల రోజుల పాటు ఉచిత గాలికుంటు

### వ్యాధి నిరోధక టీకాలు... జిల్లా పశుసంవర్ధక అధికారి డా. పురందర్

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ బ్యూరో):** జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమములో ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహాయంతో ప్రతి సంవత్సరం (6) నెలలకు ఒకసారి వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వటం జరుగుతోందని జిల్లా పశుసంవర్ధక అధికారి డా. బి. పురందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా ఈ సంవత్సరం ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని గ్రామాలలో పశువైద్య బృందాలు ప్రతీ గ్రామాన్ని సందర్శించి, (3) నెలల వయస్సు దాటిన గేదె జాతి, గోజాతి పశువులకు వ్యాధి నిరోధక టీకాలు 10 మార్చి, 2026 నుండి 9 ఏప్రిల్, 2026 వరకు పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలను పశువైద్య, పశుసంవర్ధక శాఖ సిబ్బంది ముందుగా నిర్ణయించిన తేదిల వారిగా ఆయా గ్రామాలకు వచ్చి ఉచితంగా టీకాలు వేయటం జరుగుతుందని అన్నారు. గాలికుంటు వ్యాధి సోకిన పశువులకు తీవ్రమైన జ్వరం, పాడి పశువులలో పాలదిగుబడి గణనీయంగా తగ్గటం, పునరుత్పత్తి సామర్థ్యం తగ్గటం వలన రైతులకు అపారమైన ఆర్ధిక నష్టం కలుగుతుందని పశుసంవర్ధక అధికారి అన్నారు. ఈ టీకాలు చూడి పశువులకు కూడా సరక్షితమైనవని, రైతు సోదరులందరు తమ పశువులకు టీకాలు వేయించి, గుర్తింపు కొరకు చెవిపోగును వేయించి వివరాలు భారత్ పశుధాన్ యాప్ లో నమోదు చేసుకోవాలని, విలువైన పశు సంపదను గాలికుంటు వ్యాధి నుండి రక్షించుకొని మన రాష్ట్రాన్ని గాలికుంటు వ్యాధి రహిత రాష్ట్రంగా కొనసాగించటానికి సహకరించాలని ప్రకటనలో తెలిపారు

## బస్ ఢీకొని మహిళ మృతి



మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మార్చి 9: మిర్యాలగూడ ఆర్టీసీ బస్ స్టేషన్‌లో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ దుర్మరణం చెందింది. దేవరకొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు దేవరకొండ ప్లాట్‌ఫాం వైపు వస్తుండగా అక్కడ ఉన్న మహిళను ఢీకొట్టింది.ఈ ఘటనలో జాటావత్ తండాకు చెందిన దానవత్ విజయ (41) తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అర్హులైన బాలికలకు పూర్తి స్థాయిలో హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ అందించాలి: అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### మార్చి 8 నుంచి మార్చి 14 వరకు గ్లకోమా అవగాహన కార్యక్రమాలు

### హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ పై సూచనలు జారీ చేసిన అదనపు కలెక్టర్



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** అర్హులైన బాలికలకు పూర్తి స్థాయిలో హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం అదనపు కలెక్టర్, హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమంపై జిల్లా అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూప్రభుత్వ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా ఆసుపత్రిలో మహిళా దినోత్సవం సందర్భంగా హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించడం జరిగిందన్నారు. 14 సంవత్సరాలు పూర్తి చేసుకొని 15 సంవత్సరాల వరకు వయస్సు ఉన్న బాలికలకు హెచ్.పీ.వి. టీకా అందించడం ద్వారా గర్భాశయ ముఖ ద్వారా వచ్చే క్యాన్సర్ ను కట్టడి చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, సి.హెచ్.సి. లు నేలకొండపల్లి, తిరుమలాయ పాలెం, కల్లూరు, మధిర, పెనుబల్లి, సత్తుపల్లి, వైరా ఏరియా ఆసుపత్రి నందు ప్రతి రోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వ్యాక్సినేషన్ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువు తున్న బాలికల్లో 14వ సంవత్సరం పూర్తి చేసుకుని 15వ సంవత్సరంలోకి వస్తున్న ఆడపిల్లలందరూ వారి తల్లిదండ్రులతో ఏదైనా సి.హెచ్.సి., జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వెళ్లి తప్పనిసరిగా హెచ్.పి.వి. వాక్సినేషన్ తీసుకునేలా మండల విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకునేటట్లు ఆదేశాలు జారీ చేయాలని డిఈఓను ఆదేశించారు. బాలికల తల్లిదండ్రుల ఆమోదంతోనే హెచ్.పీ.వి. టీకా వేస్తామని, హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ అనంతరం అరగంట పాటు పరిశీలించిన తర్వాత వారిని పంపడం జరుగుతుందని, ఈ వ్యాక్సిన్ వల్ల ఎటువంటి ఇబ్బందులు ఉండవని, జిల్లా వ్యాప్తంగా 11 వేల 460 మంది బాలికలు 14 సంవత్సరాలు పూర్తి చేసుకొని 15 సంవత్సరాల వరకు వయస్సు మధ్య ఉండవచ్చని అంచనా ఉందని, వీరందరికీ వ్యాక్సినేషన్ అందించాలని తెలిపారు. హెచ్.పీ.వి. టీకా వేసుకోవడం వల్ల కలిగే లాభాలను తల్లిదండ్రులకు విస్తృతంగా వివరించి అధిక సంఖ్యలో బాలికలకు టీకా అందేలా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మార్చి 8 నుంచి మార్చి 14 వరకు గ్లకోమా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్లకోమా ఎటువంటి లక్షణాలు లేకుండా కంటి చూపు ఇబ్బంది ఎదురయ్యే అవకాశం ఉందని, కంటిపై ఎటువంటి ఒత్తిడి ఉన్న వెంటనే పరిశీలించి అవసరమైన చికిత్స తీసుకోవాలని అన్నారు. గ్లకోమా పై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా అవసరమైన ఐఈసి మెటీరియల్ తయారు చేసి ప్రతి గ్రామపంచాయతీ, అంగన్వాడి కేంద్రాలకు అందించాలని అదనపు కలెక్టర్ డిఎం అండ్ హెచ్ఓ ను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిపుష్టికి చర్యలు... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### హస్పిటల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ పారిశుద్ధ్యం పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి

### ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలలో భాగంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలలో పారిశుద్ధ్యం పనులు నిర్వహించాలి

### ఖమ్మం నగరం శ్రీనివాస నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టరు

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :మార్చి09:** పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిపుష్టికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఆసుపత్రి లో పారిశుద్ధ్యం పనులు పక్కగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం ఖమ్మం నగరం శ్రీనివాస నగర్ లోని పట్టణ ప్రాథమిక ఆర్యోగ కేంద్రం ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పిటల్ పరిసరాలలో పేరుకుపోయిన చెత్తను తొలగించే పనులను కలెక్టర్ పరిశీలించారు. ప్రాంగణంలో పిచ్చి మొక్కలు, చెత్త పేరుకుపోకుండా ప్రతి రోజూ పరిశు భ్రంగా ఉంచుకోవాలని, రోగులకు వైద్యం కు ఉపయోగించిన వ్యర్థాలు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో తిరుగుతూ ఓపి సేవలు, ఐపీ సేవలు, డ్రగ్ స్టోర్ రూంలో మందుల నిల్వలను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా నిరంతరం అందుబాటులో ఉండేలాగా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు.ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ఏ ప్రాంతం నుండి వచ్చినది, వచ్చి ఎంత సమయం అయింది, సమస్య ఏమిటి అని అడిగి తెలుసుకున్నారు.



రోజుకు ఎన్ని ఓ.పి. లను చూస్తున్నది, గర్భిణిలకు ప్రత్యేక సేవలు, సాధారణ కాన్పులకు ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఐపి ఎంత మంది, ఏ ఏ వ్యాధులకు ఎక్కువగా వస్తున్నది అడిగారు. ఎంసిహెచ్, ఎన్సీడి, ఇడిడి రిజిస్టర్ లను పరిశీలించారు. వైద్య పరిక్షల సాంపిల్స్ కలెక్షన్స్ గురించి, ఎంత మందికి పరీక్షలు చేసింది అడిగి తెలుసు కున్నారు. పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో నమోదైన గర్భిణులను సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకొనేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పేషంట్ల గదులు శుభ్రంగా ఉండేలా చూడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ దవాఖానకు వచ్చే ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు. అత్యవసర మందులు సరిపోను స్టాక్ ఉండాలని, అవసరమైన మందులకు వెంట వెంటనే ఇండెంట్ పెట్టాలని అన్నారు. మందుల లభ్యత, ఎక్కువగా అవసరమయ్యే మందులు నిల్వ ఉండేలా చూడాలన్నారు. రోగులు మందులు బయట కొనుక్కునే పరిస్థితి రావద్దన్నారు. ఏఎన్ఎం, ఆశాలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కొరత లేకుండా చూడాలన్నారు. కావాల్సిన ఏఎన్ఎం, ఆశాల గురించి, వైద్య సేవలు అందుబాటులో లేని ప్రాంతాలను గుర్తించి, అక్కడ క్రొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది, మందులు, వనరుల కల్పన కు చర్యలు తీసుకోవాలని, పట్టణ ఆరోగ్య కేంద్రాలు సమర్థవంతంగా పనిచేస్తే, ప్రజలకు దగ్గర్లో వైద్య సేవలు అందడంతో పాటు, జిల్లా కేంద్ర ఆసుపత్రికి రోగుల తాకిడి తగ్గుతుందని అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా డి.ఎం.హెచ్.వో. డా. రామారావు, డిప్యూటీ డి.ఎం.హెచ్.వో. డా. వేణు మాధవ్, వైద్యాధికారులు డా. సమీరా, డా. సురేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ కౌన్సిలర్లను అడ్డుకుంటారా?

### అధికార పార్టీ తీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి ధ్వజం

### మెజారిటీ మాదే.. చైర్మన్ పీఠం బీఆర్ఎస్‌కే దక్కాలి

### కోర్టు తీర్పును గౌరవించి ఎన్నికలు జరపాలని సూచన

**రామకృష్ణాపూర్ మార్చి 9 (క్రైమ్ మిర్రర్):** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో అధికార కాంగ్రెస్ పార్టీ పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని బీఆర్ఎస్ కొమురం భీం (ఆసిఫాబాద్) ఎమ్మెల్యే కోవా లక్ష్మి ఆరోపించారు. గత నెల 16న మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల సమయంలో చోటుచేసుకున్న ఘటనకు సంబంధించి సోమవారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌కు హాజరయ్యారు. ఈ కేసులో కోర్టు నుంచి కండిషనల్ బెయిల్ పొందిన నేపథ్యంలో నిబంధనల ప్రకారం పోలీస్ స్టేషన్‌లో హాజరు నమోదు చేసి రిజిస్టర్‌లో సంతకం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు.ఎన్నికల ఇన్‌చార్జ్‌గా పార్టీ ఆదేశాల మేరకు క్యాతనపల్లికి వచ్చిన తనను, బీఆర్ఎస్ కౌన్సిలర్లను మున్సిపల్ కార్యాలయానికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలోనే పోలీసులు అడ్డుకున్నారని ఆమె ఆరోపించారు. ఒక ఆదివాసి ఎమ్మెల్యే అని కూడా చూడకుండా పోలీసులు దురుసుగా ప్రవర్తించారని వాపోయారు. కేవలం ఏడుగురు కౌన్సిలర్లు ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులను మాత్రం మంత్రి కాన్వాయ్‌లతో లోపలికి అనుమతించారని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను అక్రమంగా 16 రోజుల పాటు జైలులో ఉంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.క్యాతనపల్లి మున్సిపాలిటీలో మొత్తం 22 వార్డులు ఉండగా బీఆర్ఎస్ పార్టీ 14 వార్డుల్లో విజయం సాధించిందని, కేవలం 7 వార్డులు గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఏ అధికారంతో చైర్మన్ పదవిని ఆశిస్తోందని కోవా లక్ష్మి నిలదీశారు. ప్రజలు స్పష్టమైన మెజారిటీ తమకు ఇచ్చారని, ప్రజా తీర్పు ప్రకారం చైర్మన్ పదవి బీఆర్ఎస్‌కే దక్కాలని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నామనే అహంకారంతో గొడవలు సృష్టించి కార్యకర్తలపై లాఠీచార్జ్ చేయించడం దుర్మార్గమని మండిపడ్డారు.



హైకోర్టు ఆదేశాలను గౌరవిస్తూ మూడు వారాల్లోగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు నిర్వహించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వం చట్టాలను, న్యాయస్థానాలను గౌరవించాలని సూచించారు. పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా కాకుండా న్యాయబద్ధంగా వ్యవహరించాలని కోరారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా చివరకు ధర్మమే గెలుస్తుందని, క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను బీఆర్ఎస్ కచ్చితంగా కైవసం చేసుకుంటుందని కోవా లక్ష్మి ధీమా వ్యక్తం చేశారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.